APMUL003-48/01/1/2006-TC July 2007

మానవులారా ! అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కనుక ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసగించరాదు. (35-5). మీరు ప్రాపంచిక జీవితానికే ప్రాధాన్యతనిస్తున్నారు. కాని పరలోకం ఎంతో శ్రేష్ఠమైనది మరియు శాశ్వతమైనదీను. (87-16,17). ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట, వినోదం తప్ప మరేమీ కాదు. అసలు జీవితం పరలోక గృహమే, ఈ యదార్థం వారు గ్రహించి ఉంటే ఎంతో బాగుండేది ? (29-64). ఇహలోకం కోరుకునే వారికి మేము వారి కొరకు తలచిన దాన్నే ఇచ్చివేస్తాము, తరువాత అతనికి నరకం వ్రాసి పేడతాము. చివరికి నిరాశా నిస్పృహలతో కృంగిపోయి నరకంలో కాలి మాడుతూ ఉంటాడు. (17-18). ఇహలోకంలో అంధుడై జీవితం గడిపినవాడు పరలోకంలో కూడ అంధుడుగానే ఉంటాడు. (17-72)

మా వద్ద ఖుర్ఆన్ అనువాదం,
వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

తెలుగు 30 భాగాలు - రూ. 300/-
ఉర్దూ 30 భాగాలు - రూ. 300/-
ఇంగ్లీష్ 30 భాగాలు - రూ. 400/-

Contact Address :-
FIKRE AKHIRATH
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

Rs.10/-

K2224/PRESS 5B/105/06-07

సంచిక నెం. 2 జులై 2007

మాస పత్రిక

ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

Reg. No. 2164

చీఫ్ ఎడిటర్
ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు
సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి
అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు
ఇదార ఫిక్రె ఆఖిరత్

Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad
- 500 008, A.P. Phone : 94407 24403

సంచిక నెం. 2 జులై 2007

మాస పత్రిక

ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

Reg. No. 2164

చీఫ్ ఎడిటర్

ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి

ప్రకాశకులు

ఇదార ఫిక్రె ఆఖిరత్

Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

★ఇదార ఫిక్రె ఆఖిరత్ పరిచయం★

وَمَا هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا لَهْوٌ وَّلَعِبٌ ۭ وَاِنَّ الدَّارَ الْاٰخِرَةَ لَهِىَ الْحَيَوَانُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ۝

అసలు జీవిత గృహం పరలోక గృహమే, వారు ఈ
విషయం తెలుసుకొని ఉంటే ఎంతో బాగుండేది. (అల్ అన్ కబూత్-64)

ఇదార ఫిక్రె ఆఖిరత్ సంస్థ 1992లో స్థాపించబడింది. గత రెండు దశాబ్దాలుగా ఇస్లామీయ సందేశ ప్రచారంలో కృషి చేస్తున్న సంస్థ ఇది. ముహమ్మద్ హారూన్ అన్సారి (సలీమ్) గారు ఈ సంస్థకు అధ్యక్షులు. మరియు మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సంస్థ కేవలం మానవులకు వాస్తవాలను తెలవటానికే స్థాపించ బడింది. దీని కార్యాలన్నీ ఖుర్‌ఆన్ మరియు హదీసుల వెలుగులోనే జరుగుతాయి. ఇంకా ఇస్లాం మరియు ముస్లిములపై ఉన్న అనుమానాలను, అపోహలను తొలగించటానికి ఇదారె ఫిక్రె ఆఖిరత్ సంస్థ నడుం బిగించింది.

అన్నిటికంటే ముఖ్యమైన మరియు సంతోషకరమైన విషయం ఏమిటంటే, ఒక సామాన్య వ్యక్తి ఖుర్‌ఆన్ గ్రంథం కొని చదవడం చాలా భారంగా ఉంటుంది. అందువల్ల ఇదారె ఫిక్రె ఆఖిరత్ ఖుర్‌ఆన్ భాగాలను వేర్వేరుగా ప్రచురించి విడుదల చేస్తుంది.

ఇందులో ఖుర్‌ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా

సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్‌ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్‌ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి. అంతేకాక వీటిని చాలా తక్కువ ధరకే విక్రయించడం జరుగుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరు వీటిని కొనగలరు, చదివి అర్థం చేసుకొనగలరు.

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఖుర్‌ఆన్ భాగాలను తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ, కన్నడ మొదలైన 5 భాషలలో ప్రచురించడం జరుగుతుంది.

సందేశ ప్రచార అనుభవం గల మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు ఖుర్‌ఆన్ మరియు హదీసుల వెలుగులో ఉన్న వ్యాఖ్యానాలను ఒక చోట చేరుస్తూ ప్రధాన పాత్ర వహిస్తున్నారు.

ధార్మిక పండితులు, ఉపన్యాసకులు, అనువాదకులు మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ గారు తెలుగులో సేవలందిస్తూ కీలక పాత్ర వహిస్తున్నారు. చివరగా అల్లాహ్ (త) మనందరికీ రుజుమార్గ భాగ్యం, ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక! ఆమీన్

Contact Address :
ఇదార ఫిక్రె ఆఖిరత్
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyd - 8, A.P.
Phone : 94407 24403

اَلسُّنَّةُ فِيْ ضَوْءِ الْقُرْآن

1. ఖుర్ఆన్ వెలుగులో సున్నత్

1. ధార్మికవ్యవహారాల్లో ప్రవక్త(స) ఆదేశాలను పాటించడం విధేయత చూపటం ముస్లిముల విధి :-

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللهَ وَرَسُولَهُ وَلَا تَوَلَّوْا عَنْهُ وَأَنتُمْ تَسْمَعُونَ ۝ (٨:٢٠)

ఓ విశ్వాసులారా! దైవానికి, ఆయన ప్రవక్తకూ విధేయులై ఉండండి. వారి ఆదేశాలు విని కూడా విననట్లు విముఖత చూపకండి. (20-8)

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَأَطِيعُوا الرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ۝ (٢٤:٥٦)

ఓ విశ్వాసులారా! నమాజును స్థాపించండి, జకాత్ చెల్లించండి ప్రవక్తకు విధేయుత చూపండి దానివల్ల మీరు కరుణించబడతారు. (56-24)

مَنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللهَ وَمَنْ تَوَلَّى فَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ حَفِيظًا ۝ (٤:٨٠)

కనుక ప్రవక్తకు విధేయత చూపిన వారు వాస్తవంగా దైవానికి విధేయత చూపినట్లే తిరస్కరించి ముఖం త్రిప్పుకున్న వారికి మేము నిన్ను బాధ్యునిగా చేసి పంపలేదు. (80-4)

وَمَا أَرْسَلْنَا مِنْ رَسُولٍ إِلَّا لِيُطَاعَ بِإِذْنِ اللهِ ۝ (٤:٦٤)

మేము ఏ ప్రవక్తను పంపినా దైవాజ్ఞను అనుసరించి ప్రజలు అతనికి విధేయత చూపాలనే పంపాము. (64 – 4)

وَأَطِيعُوا اللهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ۝ (٣:١٣٢)

దైవానికి, ఆయన ప్రవక్తకూ విధేయులై ఉండండి. తద్వారా మీరు కరుణించబడతారు. (132 - 3)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللهَ وَأَطِيعُوا الرَّسُولَ وَأُولِي الْأَمْرِ مِنْكُمْ فَإِنْ تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللهِ وَالرَّسُولِ إِنْ كُنْتُمْ تُؤْمِنُونَ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ ذَٰلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا ۝ (٤:٥٩)

ఓ విశ్వాసులారా! దేవునివట్ల, ఆయన ప్రవక్త పట్ల విధేయత కలిగిఉండండి. మీ పైఅధికారుల పట్ల కూడా, అయితే ఏదైనా వ్యవహారంలో మీమధ్య వివాదం తలెత్తితే,

దాన్ని దైవం వైపునకు, ఆయన ప్రవక్త వైపునకు మరల్చండి. మీరు దైవాన్నీ, తీర్పుదినాన్ని విశ్వసిస్తున్నట్లయితే ఇదే మీకు ఉత్తమమైన పద్ధతి, ఫలితం రీత్యాకూడా ఇదే ఉత్తమ విధానం. (59 - 4)

فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ
حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا ۝ (٦٥:٤)

నీ ప్రభువు సాక్షి! వారు తమ వివాదాల పరిష్కారం కోసం నిన్ను న్యాయ నిర్ణేతగా అంగీకరించి, వాటి పట్ల నీవిచ్చే తీర్పు పట్ల, ఏమాత్రం వెనుకడుగు వేయకుండా పూర్తిగా స్వీకరించనంతవరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు. (65 - 4)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَلَا تُبْطِلُوا أَعْمَالَكُمْ ۝ (٣٣:٤٧)

ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కూ, ప్రవక్తకూ మాత్రమే విధేయత చూపండి. మీ కర్మల్ని వ్యర్థం చేసుకోకండి. (33 - 47)

وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانتَهُوا وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ

ప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి, వారించిన వాటి జోలికి పోకండి. అల్లాహ్‌కే భయపడండి నిస్సందేహంగా అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు. (7 - 59)

2. అదేవిధంగా ప్రవక్త (స) అనుసరణ, విధేయతల్లోనే సాఫల్య రహస్యం దాగి ఉంది :-

وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّهَ وَيَتَّقْهِ فَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ ۝ (٥٢:٢٤)

దైవానికి, దైవ ప్రవక్తకూ విధేయులై, వారి ఆజ్ఞలను శిరసావహిస్తూ ప్రతివ్యవహారంలోనూ దేవునికి భయపడుతూ ఉండేవారే ధన్యులు, సాఫల్యవంతులు (52 - 24)

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا
وَأَطَعْنَا وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ۝ (٥١:٢٤)

సత్య విశ్వాసులు వారి వాదాలను పరిష్కరించడానికి దేవుని వైపు ఆయన ప్రవక్త వైపు పిలిచినప్పుడు మేము విన్నాము, విధేయులమయ్యాము అని అనాలి. ఇటువంటి వారే సాఫల్యం చెందేవారు. (51 - 24)

وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا ۝ (٧١:٣٣)

అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపిన వాడు నిజంగా గొప్ప విజయం సాధించినట్లే. (71 - 33)

وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا وَذَٰلِكَ
الْفَوْزُ الْعَظِيمُ ۝ (١٣:٤)

దేవునికి, ఆయన ప్రవక్తకూ విధేయత చూపే వారిని దేవుడు సెలయేళ్ళు ప్రవహించే ఉద్యాన వనాల్లోనికి ప్రవేశింపజేస్తాడు. వారు శాశ్వతంగా అక్కడే ఉంటారు. ఇదే అసలైన ఘనవిజయం. (13 - 4)

3. అలాహ్ మరియు, ప్రవక్త (స) ఆదేశాలకనుగుణంగా ఆచరించబడిన కర్మలకే పరిపూర్ణ ప్రతి ఫలం లభిస్తుంది

وَإِن تُطِيعُوا اللَّهَ وَرَسُولَهُ لَا يَلِتْكُم مِّنْ أَعْمَالِكُمْ شَيْئًا إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ۝

మీరు అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులై మసలుకుంటే అల్లాహ్ మీ కర్మఫలంలో ఎటువంటి కొరతా చేయడు ఆయన గొప్ప క్షమాశీలి అత్యంత దయామయుడు. (14 - 49)

4. ప్రవక్త (స)ను అనుసరిస్తేనే పాపాలకు క్షమాపణ లభిస్తుంది :-

قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ

ఇలా పలుకు "మీరు నిజంగానే దేవున్ని ప్రేమిస్తే నన్నే అనుసరించండి. దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తాడు మీ పాపాలను క్షమిస్తాడు. దేవుడు ఎంతో క్షమించేవాడు. కరుణించేవాడూను. (31 - 3)

5. అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపే వారు తీర్పు దినంనాడు ప్రవక్తల, సత్యవంతుల, అమరవీరుల మరియు పుణ్యాత్ములకు తోడుగా ఉంటారు:-

وَمَن يُطِعِ اللَّهَ وَالرَّسُولَ فَأُولَٰئِكَ مَعَ الَّذِينَ أَنْعَمَ اللَّهُ عَلَيْهِم مِّنَ النَّبِيِّينَ وَالصِّدِّيقِينَ
وَالشُّهَدَاءِ وَالصَّالِحِينَ وَحَسُنَ أُولَٰئِكَ رَفِيقًا ۝ (٦٩:٤)

దేవునికి, ఆయన ప్రవక్తకూ విధేయులై వారి ఆదేశాలను పాటించేవారు దేవుడు కటాక్షించిన ప్రవక్తలతో, సత్యసంధులతో అమర వీరులతో సదాచార సంపన్నులతో కలసి ఉంటారు. వీరి సహచర్యమే గొప్ప సహచర్యం. (69 – 4)

<u>6. అల్లాహ్‌నూ, ప్రవక్తనూ విశ్వశించినప్పటికీ కొందరు అల్లాహ్, ఆయన ప్రవక్తల ఆదేశాలను పాటించరు, ఇటువంటివారు విశ్వాసులుకారు :-</u>

وَيَقُولُونَ آمَنَّا بِاللَّهِ وَبِالرَّسُولِ وَأَطَعْنَا ثُمَّ يَتَوَلَّى فَرِيقٌ مِّنْهُم مِّن بَعْدِ ذَٰلِكَ وَمَا أُولَٰئِكَ بِالْمُؤْمِنِينَ ۝ وَإِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ إِذَا فَرِيقٌ مِّنْهُم مُّعْرِضُونَ ۝

(٤٧–٤٨:٢٤)

మేము అల్లాహ్‌నూ, ప్రవక్తనూ విశ్వసించామని, విధేయులయ్యామని వారు అంటారు. కాని ఆతరువాత వారిలో ఒక వర్గం ముఖం త్రిప్పుకుంటుంది. ఇలాంటివారు విశ్వాసులు కానే కారు. వారి పరస్పర వివాదాలను పరిష్కరించే నిమిత్తం వారిని దేవుని వైపునకు, ప్రవక్త వైపునకు పిలిచినపుడు వారిలో కొందరు రావటానికి నిరాకరిస్తారు. (47,48 – 24)

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنزَلَ اللَّهُ وَإِلَى الرَّسُولِ رَأَيْتَ الْمُنَافِقِينَ يَصُدُّونَ عَنكَ صُدُودًا ۝ (٦١:٤)

అల్లాహ్ అవతరింపజేసిన దాని వైపునకు ప్రవక్త వైపునకు "రండి" అని పిలిచినపుడు వారు నీదగ్గరకు రాకుండా తప్పించుకుంటారు. (61 – 4)

قُلْ أَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ فَإِن تَوَلَّوْا فَإِنَّ اللَّهَ لَا يُحِبُّ الْكَافِرِينَ ۝ (٣٢:٣)

దైవాదేశాల్ని, ప్రవక్త బోధనలను పాటించండి. ఒక వేళ మీరు వీటిని తిరస్కరిస్తే గుర్తుంచుకోండి. ఎంత మాత్రం అల్లాహ్ (త) తిరస్కారుల్ని ప్రేమించడు. (32 – 3)

<u>7. అల్లాహ్ (త)కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపనివారు ఉపద్రవాలకు, వివాదాలకు గురికావటం తథ్యం:-</u>

وَأَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَنَازَعُوا فَتَفْشَلُوا وَتَذْهَبَ رِيحُكُمْ وَاصْبِرُوا إِنَّ اللَّهَ مَعَ الصَّابِرِينَ ۝ (٤٦:٨)

అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులై ఉండండి. పరస్పర వివాదాలకు గురి కాకండి. అలా చేస్తే మీలో ధైర్యం సన్నగిల్లి మీశక్తి నశిస్తుంది. సహనాన్ని పాటించండి. నిస్సందేహంగా అల్లాహ్ సహనశీలురతో ఉంటాడు. (46 – 8)

<u>8. ప్రవక్త(స) ఆదేశం ఉండగా ఇతరుల ఆదేశాలను పాటించే అనుమతి ఇస్లామ్‌లో ఎంత మాత్రం లేదు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను తిరస్కరించడమే అసలు మార్గభ్రష్టత్వం :-</u>

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى اللَّهُ وَرَسُولُهُ أَمْرًا أَن يَكُونَ لَهُمُ الْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ وَمَن يَعْصِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ ضَلَّ ضَلَالًا مُّبِينًا ۝ (٣٦:٣٣)

అల్లాహ్ ఆయన ప్రవక్త ఏవ్యవహారంలో నైనా ఒక నిర్ణయం చేసిన తర్వాత ఇక ఆవిషయంలో మరో నిర్ణయం తీసుకునే అధికారం ఏ విశ్వాస (స్త్రీ) పురుషులకూ లేదు. ఎవరైనా దేవునికి, ఆయన ప్రవక్తకూ అవిధేయత చూపితే వారు పూర్తిగా మార్గభ్రష్టత్వంలో పడి పోయినట్లే (36 – 33)

<u>9. దేవునికి, ఆయన ప్రవక్తకూ అవిధేయత చూపేవారు తమ వినాశనానికి తామే బాధ్యులు :-</u>

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا فَإِن تَوَلَّيْتُمْ فَاعْلَمُوا أَنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ـ (٩٢:٥)

దైవాజ్ఞల్నీ, ఆయన ప్రవక్త హితువుల్నీ పాటించండి. వాటిని పాటించకుండా ముఖంత్రిప్పుకుంటే మాత్రం నష్టం మీదే. ఆదేశాల్ని యథాతథంగా అందజేయడమే మాప్రవక్త బాధ్యత. (92 – 5)

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ فَإِن تَوَلَّيْتُمْ فَإِنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ـ

దేవునికి, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. ఒకవేళ మీరు తిరస్కరిస్తే సత్యాన్ని అందజేయడమే మాప్రవక్త బాధ్యత (12 – 64)

قُلْ أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ فَإِن تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُم مَّا حُمِّلْتُمْ وَإِن تُطِيعُوهُ تَهْتَدُوا وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ۝ (٥٤:٢٤)

ఇలా పలుకు దేవునికి, దైవప్రవక్తకూ విధేయులై ఉండండి. ఒకవేళ మీరు ముఖం తిప్పుకుంటే ప్రవక్త తనపై మోపబడిన దానికే బాధ్యుడవుతాడు. కాని మీపై మోపబడిన వాటికి మీరే బాధ్యులు అందువల్ల ప్రవక్తకు విధేయత చూపితేనే మీరు సన్మార్గం పొందుతారు. అయితే దైవసందేశాన్ని స్పష్టంగా అందజేయడమే ప్రవక్త బాధ్యత (54 – 24) -

10. దేవున్ని, ఆయన ప్రవక్తనూ తిరస్కరిస్తే నరక శిక్షకు గురువుతారు. :-

وَمَنْ يُطِعِ اللهَ وَرَسُولَهُ يُدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ وَمَنْ يَّتَوَلَّ يُعَذِّبْهُ عَذَابًا أَلِيْمًا ○ (١٧:٤٨)

అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ విధేయులైన వారిని దేవుడు సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. తిరస్కరించే వారికి కఠినశిక్షను రుచి చూపిస్తాడు. (17 - 48)

11. అల్లాహ్ మరియు ప్రవక్త(స) ఆదేశాల పట్ల సాకులు వెదికే వారికి వ్యథాభరితమైన శిక్ష ఉంది :-

لَا تَجْعَلُوا دُعَآءَ الرَّسُوْلِ بَيْنَكُمْ كَدُعَآءِ بَعْضِكُمْ بَعْضًا قَدْ يَعْلَمُ اللهُ الَّذِيْنَ يَتَسَلَّلُوْنَ مِنْكُمْ لِوَاذًا فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ أَمْرِهِ أَنْ تُصِيْبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيْبَهُمْ عَذَابٌ أَلِيْمٌ ○

ముస్లిములారా! ప్రవక్త పిలుపును మీ పరస్పర పిలుపుగా భావించకండి. మీలో మెల్లగా జారుకునే వారెవరో దేవునికి బాగా తెలుసు. అయితే ప్రవక్త ఆజ్ఞల్ని ఉల్లంఘించేవారు తాము ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటా మేమో నని లేదా దుర్భరయాతనకు గురవుతామేమోనని భయపడాలి. (63 - 24)

فضل السنة

2. సున్నత్ విశిష్టత

1. ప్రవక్త సాంప్రదాయాన్ని అనుసరించే వారికి ప్రవక్త (స) స్వర్గ శుభ వార్తను అందజేసారు :-

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: كُلُّ أُمَّتِي يَدْخُلُوْنَ الْجَنَّةَ إِلَّا مَنْ أَبَى قَالُوا يَا رَسُوْلَ اللهِ وَمَنْ يَأْبَى قَالَ: مَنْ أَطَاعَنِي دَخَلَ الْجَنَّةَ وَمَنْ عَصَانِي فَقَدْ أَبَى رَوَاهُ الْبُخَارِيُّ

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "నా అనుచర సంఘంలోని వారందరూ స్వర్గంలో ప్రవేశిస్తారు, తిరస్కరించిన వారు తప్ప 'దానికి అనుచరులు ఎవరు తిరస్కరించారు? అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) నాకు విధేయత చూపిన వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. నన్ను అనుసరించనివారు నన్ను తిరస్కరించినట్లే (అంటే వారు స్వర్గంలో ప్రవేశించరు) అని వివరించారు. (బుఖారీ)

2. ప్రవక్తకు విధేయత చూపితే, అల్లాహ్‌కు విధేయత చూపినట్లే :-

عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ أَطَاعَنِي فَقَدْ أَطَاعَ اللهَ وَمَنْ يَعْصِنِي فَقَدْ عَصَى اللهَ وَمَنْ يُطِعِ الْأَمِيرَ فَقَدْ أَطَاعَنِي وَمَنْ يَعْصِ الْأَمِيرَ فَقَدْ عَصَانِي رَوَاهُ مُسْلِمٌ

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు! "నాకు విధేయత చూపిన వారు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే, నాకు అవిధేయత చూపిన వారు అల్లాహ్‌కు అవిధేయత చూపినట్లే, నాయకునికి విధేయత చూపిన వాడు నాకు విధేయత చూపినట్లే, నాయకునికి అవిధేయత చూపిన వాడు నాకు అవిధేయత చూపినట్లే. (ముస్లిమ్)

3. ఖుర్‌ఆన్ మరియు హదీసులను నిలకడగా ఆచరించే వారు మార్గ భ్రష్టత్వానికి గురికారు :-

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ خَطَبَ النَّاسَ فِي حَجَّةِ الْوَدَاعِ فَقَالَ: إِنَّ الشَّيْطَانَ قَدْ يَئِسَ أَنْ يُعْبَدَ بِأَرْضِكُمْ وَلٰكِنْ رَضِيَ أَنْ يُطَاعَ فِيْمَا سِوَاى ذٰلِكَ مِمَّا تُحَاقِرُوْنَ مِنْ أَعْمَالِكُمْ فَاحْذَرُوْا إِنِّي قَدْ تَرَكْتُ فِيْكُمْ مَا إِنِ اعْتَصَمْتُمْ بِهِ فَلَنْ تَضِلُّوْا أَبَدًا كِتَابَ اللهِ وَسُنَّةَ نَبِيِّهِ رَوَاهُ الْحَاكِمُ (حَسَنٌ)

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖన :- హజ్జతుల్‌విదా సందర్భంగా ప్రసంగిస్తూ ప్రవక్త(స) ఇలా అన్నారు. "ఈ భూభాగంపై ఆరాధించబడడం జరగదని షైతాన్ నిరాశచెంది ఉన్నాడు. అయితే మీరు మామూలుగా భావించే ఇతర కార్యాల్లో వాడిని అనుసరించడం జరుగుతుందని ఆశతో ఉన్నాడు అందుల్ల మీరు అప్రమత్తంగా ఉండండి. నేను మీ మధ్య ఒకముఖ్యవిషయాన్ని విడిచి వెళ్తున్నాను. దాన్ని దృఢంగా పట్టు కొని ఉంటే మీరు ఎన్నటికీ మార్గ భ్రష్టత్వానికి గురికారు. అదిఅల్లాహ్ గ్రంథం, ఆయన ప్రవక్త సాంప్రదాయం. (హాకిమ్)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنِّي قَدْ تَرَكْتُ فِيْكُمْ شَيْئَيْنِ لَنْ تَضِلُّوْا بَعْدَهُمَا كِتَابَ اللهِ وَسُنَّتِي رَوَاهُ الْحَاكِمُ (صَحِيْح)

అబూహురైరహ్(ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. "నేను మీ మధ్య రెండు ముఖ్య విషయాలను విడిచి వెళ్తున్నాను. నిరంతరం వాటిని అనుసరిస్తే, ఎన్నడూ మార్గభ్రష్టత్వానికి గురికారు. ఒకటి అల్లాహ్ గ్రంథం, రెండు నాసాంప్రదాయం. (హాకిమ్)

4. ముస్లిముల్లో అభిప్రాయబేధాలు చోటు చేసుకున్నప్పుడు ప్రవక్త సాంప్రదాయాన్ని దృఢంగా పట్టుకుంటేనే సాఫల్యం లభిస్తుంది.

عَنْ العِرْبَاضَ بْنَ سَارِيَةَ قَالَ صَلَّى بِنَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ذَاتَ يَوْمٍ ثُمَّ أَقْبَلَ عَلَيْنَا فَوَعَظَنَا مَوْعِظَةً بَلِيغَةً ذَرَفَتْ مِنْهَا الْعُيُونُ وَوَجِلَتْ مِنْهَا الْقُلُوبُ فَقَالَ قَائِلٌ: يَا رَسُولَ اللهِ كَأَنَّ هَذِهِ مَوْعِظَةُ مُوَدِّعٍ فَمَاذَا تَعْهَدُ إِلَيْنَا فَقَالَ: **أُوصِيكُمْ بِتَقْوَى اللَّهِ وَالسَّمْعِ وَالطَّاعَةِ وَإِنْ عَبْدًا حَبَشِيًّا فَإِنَّهُ مَنْ يَعِشْ مِنْكُمْ بَعْدِي فَسَيَرَى اخْتِلَافًا كَثِيرًا فَعَلَيْكُمْ بِسُنَّتِي وَسُنَّةِ** الْخُلَفَاءِ الْمَهْدِيِّينَ الرَّاشِدِينَ تَمَسَّكُوا بِهَا وَعَضُّوا عَلَيْهَا بِالنَّوَاجِذِ وَإِيَّاكُمْ وَمُحْدَثَاتِ الْأُمُورِ فَإِنَّ كُلَّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ رَوَاهُ أَبُو دَاوُدَ

(صَحِيح)

<u>ఇర్‌బాజ్ బిన్ సారియ ఉల్లేఖన :-</u> ఒక రోజు ప్రవక్త (స) మాకు నమాజు చదివించారు. నమాజు తర్వాత మావైపు తిరిగి ప్రభావపూరితమైన ప్రసంగం చేసారు. దాని వల్ల ప్రజలు కంటతడి పెట్టారు. హృదయాలు వణికి పోయాయి. ఒకవ్యక్తి ఓ ప్రవక్తా! ఈరోజు మీ ప్రసంగం మీ చివరి ప్రసంగంలా ఉంది. ఇటువంటప్పుడు మీ ముఖ్యహితోపదేశాలు ఏమైనా ఉంటే ఆదేశించండి. అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త(స) నేను మీకు అల్లాహ్‌కే భయపడమని, నాయకుని మాటవినమని, అతని ఆదేశాల్నిపాలించమని ఆదేశిస్తున్నాను. ఒకవేళ మీ నాయకుడు నల్ల జాతికి చెందిన వాడైనా సరే వినండి! నాతరువాత సజీవంగా ఉన్న వారు ముస్లింసంఘంలోఅనేక విబేధాలు చూస్తారు. ఇటువంటప్పుడు నా సాంప్రదాయాన్ని దృఢంగా పట్టుకోవాలి. సజ్జనులైన ప్రతినిధులను అనుసరించాలి అదేవిధంగా ధర్మంలో కల్పించ బడే నూతన కల్పితాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ధర్మంలో ప్రతి నూతన విషయం బిద్‌అత్ అవుతుంది. ప్రతి బిద్‌అత్ మార్గ భ్రష్టత్వం అవుతుంది. అని ఉపదేశించారు. (అబూదావూద్)

5. ప్రవక్త సాంప్రదాయాన్ని పునః ప్రారంభించిన వారికి వారి పుణ్యంతో పాటు వారి తరువాత దాన్ని అనుసరించే వారి పుణ్యం కూడా లభిస్తుంది :-

عَنْ كَثِيرُ بْنُ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ عَوْفٍ الْمُزَنِيُّ حَدَّثَنِي أَبِي عَنْ جَدِّي أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: **مَنْ أَحْيَا سُنَّةً مِنْ سُنَّتِي فَعَمِلَ بِهَا النَّاسُ كَانَ لَهُ مِثْلُ أَجْرِ مَنْ عَمِلَ بِهَا لَا يَنْقُصُ مِنْ أُجُورِهِمْ شَيْئًا وَمَنْ**

ابْتَدَعَ بِدْعَةً فَعُمِلَ بِهَا كَانَ عَلَيْهِ أَوْزَارُ مَنْ عَمِلَ بِهَا لَا يَنْقُصُ مِنْ أَوْزَارِ مَنْ عَمِلَ بِهَا شَيْئًا رَوَاهُ ابْنُ مَاجَة (صَحِيح)

కసీర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఔఫ్‌ము జానీ (ర) ఉల్లేఖన:- నాకు మానాన్న గారు, మా నాన్న గారికి మాతాతగారు తెలిపారు :- ప్రవక్త(స) ఇలా ప్రవచించారు. నా సాంప్రదాయాల్లో దేన్నయినా ఎవరైనా పునః ప్రారంభిస్తే, దాన్ని ఇతరులు కూడా అనుసరిస్తే, అతనికి అనుసరించిన వారందరికీ లభించినంత పుణ్యం లభిస్తుంది. దాన్ని అనుసరించిన వారి పుణ్యాన్ని ఏమాత్రం తగ్గించడం జరుగదు. అదేవిధంగా ఎవరైనా బిద్‌అత్‌ని ప్రారంభిస్తే, దాన్ని ఇతరులు అనుసరిస్తే, అనుసరించిన వారందరికీ లభించినంత పాపం ప్రారంభించిన వారికి లభిస్తుంది అనుసరించిన వారి పాపం ఏ మాత్రం తగ్గదు. (ఇబ్నెమాజ)

6. ప్రవక్త సాంప్రదాయాలను వ్యాపింపజేసే వారి కొరకు ప్రవక్త(స) దీవెనలు :-

عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَبْدِ اللهِ عَنْ أَبِيهِ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: **نَضَّرَ اللهُ امْرَأً سَمِعَ مِنَّا حَدِيثًا فَبَلَّغَهُ فَرُبَّ مُبَلَّغٍ أَحْفَظُ مِنْ سَامِعٍ** رَوَاهُ ابْنُ مَاجَة (صَحِيح)

అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్దుల్లాహ్ (ర) తన తండ్రి ద్వారా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త(స) ఇలా ప్రవచించారు; "మా నుండి హదీసును విని దానిని యధాతథంగా వ్యాపింపజేసిన వ్యక్తిని అల్లాహ్ సుఖసంతోషాలు ప్రసాదించుగాక! సాధారణంగా హదీసును ప్రత్యక్షంగా విన్న వారి కంటే పరోక్షంగా విన్నవారే చాలా బాగా జ్ఞాపకం ఉంచుకుంటారు. (ఇబ్నెమాజ)

عَنْ ابْنِ مَسْعُودٍ قَالَ سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: **نَضَّرَ اللهُ امْرَأً سَمِعَ مِنَّا شَيْئًا فَبَلَّغَهُ كَمَا سَمِعَ فَرُبَّ مُبَلَّغٍ أَوْعَى مِنْ سَامِعٍ** رَوَاهُ التِّرْمِذِيُّ (صَحِيح)

<u>ఇబ్నె మస్‌ఊద్ ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. "మా మాట విని దాన్ని ఇతరులవరకు చేరవేసేవారిని అల్లాహ్ సుఖసంతోషాలతో ఉంచుగాక! సాధారణంగా విన్నవారికంటే చేరవేయబడినవారే శ్రద్ధతో జ్ఞాపకం ఉంచుకుంటారు. (తిర్మిజీ)

السنة والصحابة

3. ప్రవక్త సహచరుల దృష్టిలో సున్నత్

1. ప్రవక్త ప్రియ సహచరులు ప్రవక్త (స) గారి మాటలను, చేతలను విన్నది విన్నట్లుగా, యథాతథంగా పాటించేవారు:-

عَنْ أَبِي رَافِعٍ قَالَ اسْتَخْلَفَ مَرْوَانُ أَبَا هُرَيْرَةَ عَلَى الْمَدِينَةِ وَخَرَجَ إِلَى مَكَّةَ فَصَلَّى لَنَا أَبُو هُرَيْرَةَ الْجُمُعَةَ فَقَرَأَ بَعْدَ سُورَةِ الْجُمُعَةِ فِي الرَّكْعَةِ الْآخِرَةِ إِذَا جَاءَكَ الْمُنَافِقُونَ قَالَ فَأَدْرَكْتُ أَبَا هُرَيْرَةَ حِينَ انْصَرَفَ فَقُلْتُ لَهُ إِنَّكَ قَرَأْتَ بِسُورَتَيْنِ كَانَ عَلِيُّ بْنُ أَبِي طَالِبٍ يَقْرَأُ بِهِمَا بِالْكُوفَةِ فَقَالَ أَبُو هُرَيْرَةَ إِنِّي سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقْرَأُ بِهِمَا يَوْمَ الْجُمُعَةِ - رَوَاهُ مُسْلِمٌ

అబూరాఫె ఉల్లేఖన:- మర్వాన్ అబూహురైరహ్‌ను మదీనాకు గవర్నర్‌గా నియమించి మక్కా వెళ్ళి పోయారు ఈకాలంలో అబూహురైరహ్ (ర) జుమ నమాజుకు సారథ్యం వహించారు. మొదటి రకాతులో సూరహ్ జుమ, రెండవరకాతులో సూరహ్ మునాఫిఖూన్ పఠించారు. ఈ సంఘటన యొక్క ప్రత్యక్ష సాక్షులు ఇలా అంటున్నారు. నమాజ్ ముగిసిన తరువాత నేను అబూహురైరహ్(ర)ను కలుసుకొని, అలీ (ర) కూఫాలో నమాజ్‌లో పఠించిన సూరాలనే మీరూ పఠించారా? అని అడిగాను. దానికి అబూహురైరహ్ (ర) నేను దైవప్రవక్త (స) గారిని, ఈరెండు సూరాలు జుమ నమాజులో పఠించగా విన్నాను. అని బదులిచ్చారు. (ముస్లిమ్)

عَنْ نَافِعٍ قَالَ سَمِعَ ابْنُ عُمَرَ مِزْمَارًا قَالَ فَوَضَعَ إِصْبَعَيْهِ عَلَى أُذُنَيْهِ وَنَأَى عَنِ الطَّرِيقِ وَقَالَ لِي يَا نَافِعُ هَلْ تَسْمَعُ شَيْئًا قَالَ فَقُلْتُ لَا قَالَ فَرَفَعَ إِصْبَعَيْهِ مِنْ أُذُنَيْهِ وَقَالَ كُنْتُ مَعَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَسَمِعَ مِثْلَ هَذَا فَصَنَعَ مِثْلَ قَالَ نَافِعٌ: فَكُنْتُ إِذْ ذَاكَ صَغِيرًا رَوَاهُ أَبُو دَاوُدَ (صحيح)

నాఫె తెలిపారు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(ర) గారు నాగస్వరం విని తన రెండు చేతి వ్రేళ్ళను చెవుల్లో పెట్టుకొని తాను నడుస్తున్న దారి చివరి అంచువరకూ వెళ్ళిపోయారు అక్కడ నన్ను ఉద్దేశించి, నాఫే, మీకేదైనావినిపిస్తుందా? అని అడిగారు, ఏమీ వినబడటం లేదే! అని నేనన్నాను. అప్పుడతను(ర) చెవుల్లో నుండి వ్రేళ్ళు తీసి ఇలా పలికారు నేను దైవప్రవక్త (స) వెంట ఉన్నాను. ప్రవక్త (స) నాగస్వరం విని ఇలాగే చేసారు. అప్పుడు నావయస్సు చాలా చిన్నది (అబూదావూద్)

عَنْ نَافِعٍ أَنَّ رَجُلًا عَطَسَ إِلَى جَنْبِ ابْنِ عُمَرَ فَقَالَ الْحَمْدُ لِلَّهِ وَالسَّلَامُ عَلَى رَسُولِ اللَّهِ قَالَ ابْنُ عُمَرَ وَأَنَا أَقُولُ الْحَمْدُ لِلَّهِ وَالسَّلَامُ عَلَى رَسُولِ اللَّهِ وَلَيْسَ هَكَذَا عَلَّمَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَّمَنَا أَنْ نَقُولَ الْحَمْدُ لِلَّهِ عَلَى كُلِّ حَالٍ رَوَاهُ التِّرْمِذِيُّ (حَسَنٌ)

నాఫె (ర) కథనం :- ఒకవ్యక్తి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(ర) సమక్షంలో తుమ్మి అల్‌హమ్దులిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహ్ అని పలికారు. అది విని అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(ర) ఇలా నేను కూడా అన గలను, కాని దైవప్రవక్త (స) మాకు అల్‌హమ్ దులిల్లాహి అలాకుల్లి హాలిన్ అని పలకండని బోధించారు ' అని అన్నారు. (తిర్మిజి)

عَنْ زَيْدِ بْنِ أَسْلَمَ عَنْ أَبِيهِ أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ لِلرُّكْنِ أَمَا وَاللَّهِ إِنِّي لَأَعْلَمُ أَنَّكَ حَجَرٌ لَا تَضُرُّ وَلَا تَنْفَعُ وَلَوْلَا أَنِّي رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ اسْتَلَمَكَ مَا اسْتَلَمْتُكَ فَاسْتَلَمَهُ ثُمَّ قَالَ فَمَا لَنَا وَلِلرَّمَلِ إِنَّمَا كُنَّا رَاءَيْنَا بِهِ الْمُشْرِكِينَ وَقَدْ أَهْلَكَهُمُ اللَّهُ ثُمَّ قَالَ شَيْءٌ صَنَعَهُ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَا نُحِبُّ أَنْ نَتْرُكَهُ مُتَّفَقٌ عَلَيْهِ

జైద్ బిన్ అస్లమ్ తన తండ్రి ద్వారా ఉల్లేఖించారు. 'ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర) హజ్‌రె అస్వద్‌ని ఉద్దేశించి ఇలా అన్నారు, "నువ్వు ఒక రాయి మాత్రమే, నీవు లాభంగానీ, నష్టంగానీ చేకూర్చలేవు. నేనే గనక ప్రవక్త (స)ను ఇస్తిలామ్ చేస్తుండగా చూసి ఉండక పోతే నిన్ను ఎన్నటికీ ముద్దుపెట్టుకునేవాణ్ణి కాను. రమల్ వాస్తవానికి అవిశ్వాసులకు చూపించే ఉద్దేశ్యంతో చేయబడింది. అల్లాహ్ వారిని రూపుమాపాడు అయినప్పటికీ రమల్ ప్రవక్త(స) విధానం. ఈవిధానాన్ని విడనాడటం మాకు ఎంత మాత్రం ఇష్టంలేదు". (బుఖారీ, ముస్లిమ్)

عَنْ أَنَسِ بْنِ سِيرِينَ قَالَ اسْتَقْبَلْنَا أَنَسَ بْنَ مَالِكٍ حِينَ قَدِمَ مِنَ الشَّامِ فَلَقِينَاهُ بِعَيْنِ التَّمْرِ فَرَأَيْتُهُ يُصَلِّي عَلَى حِمَارٍ وَوَجْهُهُ مِنْ ذَا الْجَانِبِ يَعْنِي عَنْ يَسَارِ الْقِبْلَةِ فَقُلْتُ رَأَيْتُكَ تُصَلِّي لِغَيْرِ الْقِبْلَةِ فَقَالَ لَوْلَا أَنِّي رَأَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَعَلَهُ لَمْ أَفْعَلْهُ رَوَاهُ الْبُخَارِيُّ مُتَّفَقٌ عَلَيْهِ

అనస్ బిన్ సీరీన్ (ర) కథనం :- అనస్ బిన్ మాలిక్ (ర) సిరియా నుండి తిరిగి రాగా మేము ఆయినకు తమర్ అనే చోట స్వాగతం పలికాము, ఆయిన గాడిదపై కూర్చొని నమాజ్ చేస్తుండగా నేను చూచాను. ఆసమయంలో గాడిద ఖిబ్లాకుడివైపుకు తిరిగి ఉంది. మీకు ఖిబ్లాకు అభిముఖంగా కాకుండా నమాజ్ ఎందుకు చేసారు? అని ఆయన్ను నేను అడిగాను. అప్పుడతను 'ప్రవక్త (స) ఈ విధంగా చేయకుండా ఉంటే నేనూ చేస్తూ ఉండే వాణ్ణి కాదు' అని సమాధానం ఇచ్చారు. (బుఖారీ, ముస్లిమ్)

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ اتَّخَذَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ خَاتَمًا مِنْ ذَهَبٍ فَاتَّخَذَ النَّاسُ خَوَاتِيمَ مِنْ ذَهَبٍ فَقَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنِّي اتَّخَذْتُ خَاتَمًا مِنْ ذَهَبٍ فَنَبَذَهُ وَقَالَ إِنِّي لَنْ أَلْبَسَهُ أَبَدًا فَنَبَذَ النَّاسُ خَوَاتِيمَهُمْ رَوَاهُ الْبُخَارِيُّ

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) కథనం :- ఒకసారి ప్రవక్త (స) బంగారపు ఉంగరం చేయించుకున్నారు. అది చూచి సహచరులు కూడా బంగారపు ఉంగరాలు చేయించుకున్నారు. నేను ఒక బంగారపు ఉంగరం చేయించుకున్నాను అని ఆయన అన్నారు అంతేకాదు ఆయన ఉంగరాన్ని తీసి పారేసారు. ఇక ఎన్నడూ దిన్ని తొడగను అని స్పష్టం చేసారు అప్పుడు ప్రియ సహచరులు కూడా తమతమ ఉంగరాలను తీసి పారేసారు.

(బుఖారీ)

أهمية السنة

4. సున్నత్ ప్రాధాన్యత

1. సున్నత్ గురించి తెలిసినా దానిని ఆచరించని వారిని ప్రవక్త (స) అవిధేయులు అన్నారు.

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ خَرَجَ عَامَ الْفَتْحِ إِلَى مَكَّةَ فِي رَمَضَانَ فَصَامَ حَتَّى بَلَغَ كُرَاعَ الْغَمِيمِ فَصَامَ النَّاسُ ثُمَّ دَعَا بِقَدَحٍ مِنْ مَاءٍ فَرَفَعَهُ حَتَّى نَظَرَ النَّاسُ إِلَيْهِ ثُمَّ شَرِبَ فَقِيلَ لَهُ بَعْدَ ذَلِكَ إِنَّ بَعْضَ النَّاسِ قَدْ صَامَ فَقَالَ: أُولَئِكَ الْعُصَاةُ أُولَئِكَ الْعُصَاةُ رَوَاهُ مُسْلِمٌ

జాబిర్ (ర.అ) కథనం ప్రకారం, దైవప్రవక్త- సల్లల్లాహు అలైహి వసల్లం- రమజాన్ మాసంలో- మక్కా విజయం వరించిన సంవత్సరం మదీనా నుండి మక్కాకు బయలుదేరారు. ఆ సమయంలో అందరూ రోజా పాటిస్తున్నారు. కురాఅల్‌గమీమ్‌కు చేరుకోగానే దైవప్రవక్త(సఅసం) మంచినీటి తెప్పించి పైకి ఎత్తారు. ఆపాత్రను అందరూ చూచిన తరువాత ఆయన (స) నీరు త్రాగారు. పాత్ర. మరి కొంతమంది అప్పటికి రోజా ను పాటిస్తూనే ఉన్నారని తరువాత అయన (సఅసం) కు తెలుపబడగా, అయన (స) వీళ్ళు అవిధేయులు, వీళ్ళు అవిధేయులు, వీళ్ళు అవిధేయులు అని అన్నారు. (ముస్లిమ్)

2. దైవప్రవక్త (సఅసం) విధానానికి అనుగుణంగా లేని ఆచరణ దైవసన్నిధిలో స్వీకరించబడదు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: مَنْ أَحْدَثَ فِي أَمْرِنَا هَذَا مَا لَيْسَ فِيهِ فَهُوَ رَدٌّ مُتَّفَقٌ عَلَيْهِ

దైవ ప్రవక్త - సల్లల్లాహు అలైహి వ సల్లం - ప్రబోధించారని హజ్రత్ ఆయిషా (ర.అన్హా) తెలిపారు: ఎవరయినా ధర్మంలో షరీఅత్ పరంగా ఏ అధారమూ లేని పనిచేస్తే అది త్రిప్పికొట్టబడుతుంది. (బుఖారీ, ముస్లిమ్)

3. దైవప్రవక్త మాట వినకపోవటం వినాశానికి కారణం అవుతుంది.

عَنْ أَبِي مُوسَى عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِنَّ مَثَلِي وَمَثَلَ مَا بَعَثَنِيَ اللّٰهُ بِهِ كَمَثَلِ رَجُلٍ أَتَى قَوْمَهُ فَقَالَ يَا قَوْمِ إِنِّي رَأَيْتُ الْجَيْشَ بِعَيْنَيَّ وَإِنِّي أَنَا النَّذِيرُ الْعُرْيَانُ فَالنَّجَاءَ فَأَطَاعَهُ طَائِفَةٌ مِنْ قَوْمِهِ فَادْلَجُوا فَانْطَلَقُوا عَلَى مُهْلَتِهِمْ وَكَذَّبَتْ طَائِفَةٌ مِنْهُمْ فَأَصْبَحُوا مَكَانَهُمْ فَصَبَّحَهُمُ الْجَيْشُ فَأَهْلَكَهُمْ وَاجْتَاحَهُمْ فَذَلِكَ مَثَلُ مَنْ أَطَاعَنِي وَاتَّبَعَ مَا جِئْتُ بِهِ وَمَثَلُ مَنْ عَصَانِي وَكَذَّبَ مَا جِئْتُ بِهِ مِنَ الْحَقِّ مُتَّفَقٌ عَلَيْهِ

దైవ ప్రవక్త-సల్లల్లాహు అలైహి వ సల్లం-ప్రవచించారని హజ్రత్ అబూ మూసా అష్అరీ (ర.అ) తెలిపారు: నా ఉపమానం మరియు నాకు ఇచ్చి పంపబడిన సన్మార్గం యొక్క ఉపమానం ఇది-క మనిషి తన జాతి వద్దకు వచ్చి, ప్రజలారా! నేను నా కళ్లారా ఒక పెద్దసైన్యాన్ని చూశాను. దాని గురించి మీకు స్పష్టంగా అప్రమత్తం చేస్తున్నాను. కాబట్టి మీరు దాని బారి నుండి కాపాడుకునే ఉపాయం అలోచించండి అని అంటాడు. జాతివారిలో కొంతమంది అతని మాట విన్నారు. వారు రాత్రికిరాత్రే చడీ చప్పుడు లేకుండా అక్కడినుండి వెళ్ళిపోయారు. కాగా; మిగిలిన వారు అతని మాటను త్రోసివుచ్చారు. వారు తమ ఇళ్ళల్లోనే నిర్లక్ష్యంతో పడి ఉన్నారు. తెల్లవారుతుండగా సైన్యం వారిని ముట్టడించింది. వారిని హతమార్చి వారి వంశానికి చరమగీతం పాడింది. నన్ను మరియు నాపై అవతరింపజేయబడిన సత్యాన్ని అవలంబించేవారి, అవలంబించకపోయేవారి ఉపమానం – ఇది. (బుఖారీ, ముస్లిమ్)

4. దైవప్రవక్త (సఅసం) కు బదులుగా మరొకర్మి అనుసరించటం అపమార్గానికి అనవాలు :-

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ حِينَ أَتَاهُ عُمَرُ فَقَالَ إِنَّا نَسْمَعُ أَحَادِيثَ مِنْ يَهُودَ تُعْجِبُنَا أَفَتَرَى أَنْ نَكْتُبَ بَعْضَهَا فَقَالَ: أَمُتَهَوِّكُونَ أَنْتُمْ كَمَا تَهَوَّكَتِ الْيَهُودُ وَالنَّصَارَى لَقَدْ جِئْتُكُمْ بِهَا بَيْضَاءَ نَقِيَّةً وَلَوْ كَانَ مُوسَى حَيًّا مَا وَسِعَهُ إِلَّا اتِّبَاعِي. رَوَاهُ أَحْمَدُ وَالْبَيْهَقِيُّ (حَسَنٌ)

హజ్రత్ జాబిర్ (ర.) కథనం ప్రకారం హజ్రత్ ఉమర్ (ర.అ) ప్రవక్త-సల్లల్లాహు అలైహి వ సల్లం-సన్నిధికి వచ్చి ఇలా విన్నవించుకున్నారు. మేము యూదుల ద్వారా కొన్ని

విషయాలు వింటున్నాము. అవి మాకు మంచివిగా అనిపిస్తున్నాయి కొన్ని విషయాలను వ్రాసుకోవచ్చునా? దీనికి ప్రవక్త (సఅసం), ఏమిటీ? యూదులు, క్రైస్తవులు (తమ తమ ధర్మాల విషయంలో) సంశయంలో పడిపోయినట్లుగా మీరు కూడా (మీ ధర్మం విషయంలో) సంశయానికి గురవుతున్నారా? నిజానికి నేను ఒక స్పష్టమైన, వెలుగుతోకూడిన షరీఅత్‌ను తీసుకువచ్చాను. ఈ రోజు మూసా (అలైహిస్సలాం) గారు జీవించి ఉన్నా, నన్ను అనుసరించటం తప్ప అయనకు. గత్యంతరం లేకపోయేది. (అహ్మద్, బైహ ఖీ)

5. దేవప్రవక్త (సఅసం) కు విధేయతలో చూపిన అశ్రద్ధ ఉహుద్ విజయాన్ని అపజయంగా మార్చివేసింది.

عَنِ الْبَرَاءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ لَقِينَا الْمُشْرِكِينَ يَوْمَئِذٍ وَأَجْلَسَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ جَيْشًا مِنَ الرُّمَاةِ وَأَمَّرَ عَلَيْهِمْ عَبْدَاللّٰهِ وَقَالَ لَا تَبْرَحُوا إِنْ رَأَيْتُمُونَا ظَهَرْنَا عَلَيْهِمْ فَلَا تَبْرَحُوا وَإِنْ رَأَيْتُمُوهُمْ ظَهَرُوا عَلَيْنَا فَلَا تُعِينُونَا فَلَمَّا لَقِينَا هَرَبُوا حَتَّى رَأَيْتُ النِّسَاءَ يَشْتَدِدْنَ فِي الْجَبَلِ رَفَعْنَ عَنْ سُوقِهِنَّ قَدْ بَدَتْ خَلَاخِلُهُنَّ فَأَخَذُوا يَقُولُونَ الْغَنِيمَةَ الْغَنِيمَةَ فَقَالَ عَبْدُاللّٰهِ عَهِدَ إِلَيَّ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ لَا تَبْرَحُوا فَأَبَوْا فَلَمَّا أَبَوْا صُرِفَ وُجُوهُهُمْ فَأُصِيبَ سَبْعُونَ قَتِيلًا رَوَاهُ الْبُخَارِىُّ

బరా (ర.అ) ఇలా తెలిపారు: ఉహుద్ పోరాటం జరిగినవాడు బహుదైవారాధకులకు మాకు యుద్ధం జరిగింది. దైవప్రవక్త - సల్లల్లాహు అలైహి వ సల్లం - బాణవిద్యలో ప్రవేశమున్న బృందాన్ని (పర్వత శిఖరంపై) కూర్చోబెట్టి అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌ని వారికి సారధిగా నియమిస్తూ ఇలా ఉపదేశించారు. మీరు మమ్మల్ని విజేతలుగా చూసినా, పరాజితులుగా చూసినా మీరు మాత్రం ఉన్నచోటి నుండి కదలకూడదు. మా సహాయార్థం మీరు రావలసిన అవసరం కూడా లేదు. ఈ నేపధ్యంలో అవిశ్వాసులతో యుద్ధం మొదలయింది. అవిశ్వాసులు (బెంబేలెత్తి) పారిపోసాగారు. అవిశ్వాసుల స్త్రీలు తమ బట్టలను పిక్కల పైదాకా ఎత్తి పర్వతం పైకి పారిపోవటం నేను గమనించాను. వారి పట్టీలు సయితం కనిపించసాగాయి. తాము మాటేసిన చోటినుండి కదలకూడదని దైవప్రవక్త(స) చేసిన తాకీదును గుర్తుచేస్తూ హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ (ర.అ.) వారికి (బాణవిద్యలో ఆరి తేరిన వారికీ) ఎంతగానో నచ్చచెప్పాచారు. కాని వాళ్లు ఎంతమాత్రం విన్నలేదు. తమకుతాముగాసారం ఆ స్థలాన్ని వదిలారు. ఫలితంగా ముస్లింలు పరాజయాన్ని చవిచూశారు. 70 మంది సహచాలు కూడా అమరగతులయ్యారు. (బుఖారీ)

6. సున్నతే రసూల్(స) ను పరిత్యజించటం మార్గభ్రష్టత అని (ప్రవక్త సహచరులు (ర.అ) భావించేవారు.

عَنْ عُرْوَةَ بْنُ الزُّبَيْرِقَالَ أَبُو بَكْرٍ لَسْتُ تَارِكًا شَيْئًا كَانَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَعْمَلُ بِهِ إِلَّا عَمِلْتُ بِهِ فَإِنِّي أَخْشَى إِنْ تَرَكْتُ شَيْئًا مِنْ أَمْرِهِ أَنْ أَزِيغَ - مُتَّفَقٌ عَلَيْهِ

అబూబకర్ సిద్దీఖ్ (ర.అ) ఇలా చెప్పారని హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ (ర.అ) తెలిపారు. దైవప్రవక్త (సఅసం) ఆచరిస్తూ ఉండిన ఏ ఒక్క విషయాన్నీ నేను పరిత్యజించలేను. దైవప్రవక్త (సఅసం) గారి పలుకుల్లోగానీ, ఆచరణల్లోగానీ ఏ ఒక్క దానిని పరిత్యజించినా మార్గభ్రష్టుణ్ణి అయిపోతానేమోనన్న భయం నాకుంది. (బుఖారీ, ముస్లిమ్)

7. ప్రవక్త ద్వారా నిరూపితంకాని విషయాన్ని హదీసు లేక సున్నత్ అని ప్రజలకు చెప్పినందుకు శిక్ష నరకమే.

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: مَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّدًا فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ - مُتَّفَقٌ عَلَيْهِ

ప్రవక్త–సల్లల్లాహు అలైహి వ సల్లం– ప్రబోధించారని హజ్రత్ అబూహురైరహ్ (ర.అ) చెప్పారు; ఎవరయితే ఉద్దేశ్యపూర్వకంగా నాకు అబద్ధాన్ని అంటగట్టాడో అతడు తన నివాసాన్ని నరకంలో నిర్మించుకున్నాడు. (బుఖారీ, ముస్లిమ్)

عَنْ عَلِيٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: لَا تَكْذِبُوا عَلَيَّ فَإِنَّهُ مَنْ كَذَبَ عَلَيَّ فَلْيَلِجِ النَّارَ - مُتَّفَقٌ عَلَيْهِ

ప్రవక్త–సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రబోధించారని హజ్రత్ అలీ (ర.అ) తెలిపారు. నాకు అబద్ధాన్ని అంటగట్టినవాడు అగ్నిలో ప్రవేశిస్తాడు. (బుఖారీ, ముస్లిం)

عَنْ سَلَمَةَ قَالَ سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: مَنْ يَقُلْ عَلَيَّ مَا لَمْ أَقُلْ فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ - رَوَاهُ الْبُخَارِىُّ

ప్రవక్త–సల్లల్లాహు అలైహి వ సల్లం – ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సలమా (ర.అ) వివరించారు. ఏ వ్యక్తయితే నేను చెప్పని మాటను. నా అంటగట్టాకుడో అతను తన స్థలాన్ని నరకంలో నిర్మించుకోవలసి ఉంటుంది. (బుఖారీ)

ప్రవక్త - సల్లల్లాహు అలైహి వ సల్లం - ప్రబోధించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు. చివరికాలంలో దజ్జాల్ మరియు కజ్జాబ్ జనులు - మీరుగానీ, మీ పూర్వీకులుగానీ ఎన్నడూ వినని హదీసులను మీ వద్దకు తీసుకుస్తారు. వారు మిమ్మల్ని అపమార్గం పట్టిస్తారేమో లేక ఉపద్రవానికిలోను చేస్తారేమో! వారి యెడల జాగ్రత్తగా మసలుకోండి. (ముస్లిం)

8. దైవప్రవక్త (స) విధానాన్ని వదలి కొత్త పద్ధతిని వెతికిన వ్యక్తి దైవసమక్షంలో అందరికన్నా ఎక్కువ కోపానికి గురువుతాడు.

عَن ابن عَبَّاسٍ أنَّ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: **أبْغَضُ النَّاسِ إلى اللّٰهِ ثَلَاثَةٌ مُلْحِدٌ فِي الْحَرَمِ وَمُبْتَغٍ فِي الْإسْلَامِ سُنَّةَ الْجَاهِلِيَّةِ وَمُطَّلِبُ دَمِ امْرِئٍ بِغَيْرِ حَقٍّ لِيُهَرِيقَ دَمَهُ** رَوَاهُ الْبُخَارِيُّ

అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అన్హుమా) కథనం ప్రకారం దైవప్రవక్త - సల్లల్లాహు అలైహి వ సల్లం - ఇలా ప్రవచించారు. ముగ్గురు వ్యక్తులు దైవ సమక్షంలో అందరికన్నా అధికంగా ఆగ్రహానికి గురువుతారు. 1. కాబాగృహ పవిత్రతను మంటకలిపేవారు. 2. ఇస్లాంలో దైవప్రవక్త (సఅ) పద్ధతిని కాదని అజ్ఞాన ఆచారాన్ని అన్వేషించే వాడు. 3. అన్యాయంగా ఒక ముస్లిం రక్తం చిందించగోరినవాడు. (బుఖారీ)

السنة والأئمة

<u>5. ఇమాముల దృష్టిలో సున్నత్ ప్రాముఖ్యత</u>

1. ప్రవక్త (స) సాంప్రదాయం ఉండగా తమ సొంత అభిప్రాయాలు, సలహాలు, తీర్పులు ప్రక్కన పెట్టాలని ఇమాములందరూ హెచ్చరించారు.

سُئِلَ عَنْ أبِي حَنِيفَةَ رَحِمَهُ اللّٰهُ تَعَالى إذَا قُلْتَ قَوْلًا وَكِتَابُ اللّٰهِ يُخَالِفُهُ قَالَ اتْرُكُوا بِكِتَابِ اللّٰهِ فَقِيلَ إذَا كَانَ خَبَرُ الرَّسُولِ يُخَالِفُهُ ؟ قَالَ اتْرُكُوا قَوْلِي بِخَبَرِ الرَّسُولِ اللّٰهِ صلى الله عليه وسلم فَقِيلَ إذَا كَانَ قَوْلُ الصَّحَابَةِ يُخَالِفُهُ ؟ قَالَ اتْرُكُوا قَوْلِي بِقَوْلِ الصَّحَابَةِ ذَكَرَهُ فِي عِقْدِ الْجِيدِ

మీ మాట ఏదైనా దివ్యఖుర్‌ఆన్‌కు విరుద్ధంగా ఉంటే ఏంచేయాలి? అని ఇమామ్ అబూహనీఫా గారిని అడగ్గా ఖుర్‌ఆన్‌కు వ్యతిరేకంగా ఉన్న నామాటను అనుసరించకండి అని బదులిచ్చారు. ఒక వేళ మీ అభిప్రాయాల్లో ఏవైనా ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఉంటే ఏంచేయాలి అని అబూహనీఫాగారిని ప్రశ్నిస్తే, 'ప్రవక్త సాంప్రదాయానికి

వ్యతిరేకంగా ఉన్న నా ఉపదేశాలను అనుసరించకండి' అని సమాధానమిచ్చారు. ఒక వేళ ప్రవక్త సహచరుల పలుకులకు విరుద్ధంగా మీ పలుకులుంటే అప్పుడేం చేయాలి? అని తిరిగి ప్రశ్నిస్తే ప్రవక్త సహచరుల ఉపదేశాలకు భిన్నంగా ఉండే నా అభిప్రాయాలను వదలివేయండి. అని నిస్సంకోచంగా ఆయన సమాధానం ఇచ్చారు. (అఖ్‌దిల్‌జైద్)

قَالَ مَالِكُ بْنُ انَسٍ رَحِمَهُ اللّٰهُ إنَّمَا انَا بَشَرٌ أخْطِئُ وَأصِيبُ فَانْظُرُوا فِي رَأيِي فَكُلُّ مَاوَافَقَ الْكِتَابَ وَالسُّنَّةَ فَخُذُوهُ وَكُلُّ مَالَمْ يُوَافِقْ فَاتْرُكُوهُ ذَكَرَهُ ابْنُ عَبْدِ الْبَرِّ فِي الْجَامِعِ

మాలిక్‌బిన్ అనస్ (రహ్మలై) ఇలా అన్నారు. నిస్సందేహంగా నేను మానవుడను. నా అభిప్రాయం తప్పుకావచ్చు, ఒప్పుకావచ్చు, అందువల్ల దైవగ్రంథానికి ప్రవక్త సాంప్రదాయానికి అనుగుణంగా ఉన్న నా అభిప్రాయాలను మాత్రమే మీరు పాటించండి వాటికి విరుద్ధంగా ఉన్న నా ఉపదేశాలను అనుసరించకండి. (జామెబయానుల్‌ఇల్మ్)

عَنِ الشَّافِعِيِّ رَحِمَهُ اللّٰهُ إنَّهُ كَانَ يَقُولُ إذَا وَجَدتُّمْ فِي كِتَابِي خِلَافَ سُنَّةِ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقُولُوا بِسُنَّةِ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَدَعُوا مَا قُلْتُ وَفِي رِوَايَةٍ فَاتَّبِعُوهَا وَلَا تَلْتَفِتُوا إلى قَوْلِ أحَدٍ ذَكَرَهُ ابْنُ عَسَاكِرَ وَالنَّوَوِي وَابْنُ قَيِّم

షాఫయీ (రహ్మలై) ఇలా వ్యాఖ్యానించారు: నా పుస్తకంలో ఎక్కడైనా ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకమైన విషయం మీకు కానవస్తే దాన్ని మీరు అనుసరించకండి. సున్నత్ ప్రకారమే ఆచరించండి. కేవలం ప్రవక్త సాంప్రదాయాన్ని మాత్రమే అనుసరించాలనీ, ఇతరుల అభిప్రాయాలకు ప్రాముఖ్యత ఇవ్వరాదని మరో ఉల్లేఖనలో ఉంది. ఇబ్నె అసాకిర్, నవవీ మరియుఇబ్నుల్ ఖయ్యిమ్‌లు దీనిని ప్రస్తావించారు.

قَالَ الْإمَامُ أحْمَدُ رَحِمَهُ اللّٰهُ تَعَالى لَا تُقَلِّدُونِي وَلَا تُقَلِّدْ مَالِكًا وَلَا الشَّافِعِيَّ وَلَا الْأوْزَاعِيَّ وَلَا الثَّوْرِيَّ وَخُذْ مِنْ حَيْثُ اخَذُوا ذَكَرَهُ الْفُلَانِيُّ

అహ్మద్ (రహ్మలై) ఇలా అన్నారు: నన్నుగానీ, మాలిక్‌నిగానీ, షాఫయీనిగాని, అవ్‌జాయీనిగానీ, సౌరీని గానీ అనుసరించకండి. వీరికి బదులు ధర్మోదేశాలను వీరంతా ఎక్కడి నుండి పొందారో మీరు కూడా అక్కడి నుండే పొందండి ఫలానీ గారు తన గ్రంథమైన హుమమ్ ఊలిల్ అబ్‌సార్ లో దీన్ని ప్రస్తావించారు. (ఫలానీ)

عَنْ أبِي حَنِيفَةَ رَحِمَهُ اللّٰهُ تَعَالى إنَّهُ كَانَ يَقُولُ إيَّاكُم وَالْقَوْلَ فِي دِينِ اللّٰهِ تَعَالى بِالرَّأيِ وَعَلَيْكُم بِاتِّبَاعِ السُّنَّةِ فَمَنْ خَرَجَ عَنْهَا ضَلَّ ذَكَرَهُ فِي الْمِيزَان

అబూహనీఫా (రహ్మాలై) ఇలా అన్నారు: ధర్మం విషయంలో మీ బుద్ధిని అనుసరించకండి. ప్రవక్త (స) సాంప్రదాయాన్నే అనుసరించండి. ప్రవక్త (స) సాంప్రదాయం నుండి తొలగినవాడు మార్గభ్రష్టుడు అయినట్లే. (అల్ మీజాన్)

2. అబూహనీఫా (రహ్మాలై) దృష్టిలో హదీసును పాటించటం సన్మార్గం, హదీసుకు వ్యతిరేకంగా అనుసరించటం అపమార్గం :-

عَنْ اَبِيْ حَنِيْفَةَ رَحِمَهُ اللّٰهُ تَعَالٰى اِنَّهُ كَانَ يَقُوْلُ لَمْ يَزَلِ النَّاسِ فِى صَلَاحٍ مَادَامَ فِيْهِمِ مَنْ يَّطْلُبُ الْحَدِيْثَ فَاِذَا طَلَبُوا الْعِلْمَ بِلَا حَدِيْثٍ فَسَدُوْا ذَكَرَهُ الشَّعْرَانِيُّ فِى الْمِيْزَانِ

ఇమామ్ అబూహనీఫా (రహ్మాలై) ఇలా అన్నారు. ప్రజల్లో హదీసు విద్యను అభ్యసించేవారున్నంతకాలం వారు సన్మార్గంపై స్థిరంగా ఉంటారు. హదీసు లేకుండా విద్యాభ్యాసం జరిగిన నాడు ప్రజల్లో చెడు చోటుచేసుకుంటుంది ఉపద్రవం తత్తులెతుంది. షిరానీగారు దిన్ని మీజాన్‌లో పేర్కొన్నారు.

<u>3. ప్రవక్త సాంప్రదాయం ఉండగా ఇతరుల అభిప్రాయాలను అనుసరించే వారిని ఇమామ్ మాలిక్ (రహ్మాలై) తీవ్రంగా హెచ్చరించారు:-</u>

جَاءَ رَجُلٌ اِلٰى مَالِكٍ رَحِمَهُ اللّٰهُ تَعَالٰى عَنْ مَسْاَلَةٍ فَقَالَ لَهُ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ كَذَا وَكَذَا فَقَالَ الرَّجُلُ: اَرَاَيْتَ؟ قَالَ مَالِكٌ: **فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ اَمْرِهٖ اَنْ تُصِيْبَهُمْ فِتْنَةٌ اَوْ يُصِيْبَهُمْ عَذَابٌ اَلِيْمٌ** (63: 24) - رَوَاهُ فِى شَرْحِ السُّنَّةِ

ఒకవ్యక్తి ఇమామ్ మాలిక్ వద్దకు వచ్చి ఒక విషయం గురించి అడిగారు. దానికి ఆయన ఈవిషయంలో ప్రవక్త (స) ఉపదేశం ఈవిధంగా ఉందని వివరించారు. అప్పుడావ్యక్తి మరి ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగాడు అప్పుడు ఇమామ్ మాలిక్ ఈవాక్యాన్ని పఠించారు. ప్రవక్త (స) ఆదేశాన్ని తిరస్కరించినవారు తాము ఏదైనా కల్లోలానికి లేదా వ్యథాభరితమైన శిక్షకు గురవుతామనే విషయానికి భయపడాలి. (షర్‌హుస్సున్నహ్)

4. ప్రవక్త (స) సాంప్రదాయం గురించి ఇమామ్ షాఫయి (రహ్మాలై) గారి కొన్ని వ్యాఖ్యానాలు.

اَجْمَعَ الْمُسْلِمُوْنَ عَلٰى اَنَّ مَنِ اسْتَبَانَ لَهُ سُنَّةٌ عَنْ رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَمْ يَحِلَّ لَهُ اَنْ يَدَعَهَا لِقَوْلِ اَحَدٍ. ذَكَرَهُ اِبْنُ قَيِّمٍ وَالْفُلَّانِيُّ

ప్రవక్త (స) సాంప్రదాయం తెలిసి వ్యక్తి ఇతరుల అభిప్రాయం వల్ల ప్రవక్త సాంప్రదాయాన్ని ప్రక్కన పెట్టడం ధర్మసమ్మతంకాదు అనే విషయంవల్ల ముస్లిములందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. (ఇబ్నెఖయ్యిమ్, ఫలానీ)

اِذَا رَاَيْتُمُوْنِى اَقُوْلُ قَوْلًا وَقَدْ صَحَّ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم خِلَافُهُ فَاعْلَمُوْا اَنَّ عَقْلِيْ قَدْ ذَهَبَ . ذَكَرَهُ اِبْنُ اَبِيْ حَاتِمٍ وَ اِبْنُ عَسَاكِرٍ

ముహమ్మద్ (స) యొక్క సహీహదీసుకు విరుద్ధంగా నేనెప్పుడైనా మాట్లాడితే నాబుద్ధి చలించిందని భావించండి. (ఇబ్నెఅబీహాతిమ్, అసాకిర్)

عَنِ الشَّافِعِيِّ رحمه الله تعالى اَنَّهُ كَانَ يَقُوْلُ اِذَا صَحَّ الْحَدِيْثُ فَهُوَ مَذْهَبِيْ وَفِيْ رِوَايَةٍ اِذَا رَاَيْتُمْ كَلَامِيْ يُخَالِفُ الْحَدِيْثَ فَاعْمَلُوْا بِالْحَدِيْثِ وَاضْرِبُوْا بِكَلَامِيْ الْحَائِطِ . ذَكَرَهُ فِى عِقْدِ الْجِيْدِ

ఇమామ్ షాఫయీ (రహ్మాలై) ఇలా అన్నారు. 'ఎప్పుడయినా సహీహదీసు నాకు లభిస్తే, అదేనామతమనుకుంటాను. ఇంకా ఇలా అన్నారు. నా అభిప్రాయం హదీసుకు వ్యతిరేకమైనదిగా మీరు గ్రహిస్తే హదీసును అనుసరించండి. నా అభిప్రాయాన్ని గోడకేసి కొట్టండి. (అఖ్‌దిల్ జైద్)

5. ప్రవక్త (స) సాంప్రదాయంపై ఇతరుల అభిప్రాయానికి ప్రాముఖ్యత ఇవ్వడం వినాశనానికి నిదర్శనమన్నారు ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ :-

قَالَ الْاِمَامُ اَحْمَدُ رَحمه الله تعالى: مَنْ رَدَّ حَدِيْثَ رَسُوْلِ اللّٰهِ فَهُوَ عَلٰى شَفَا هَلَكَةٍ. ذَكَرَهُ اِبْنُ الْجَوْزِيْ

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మాలై) ఇలా అన్నారు. ప్రవక్త (స) యొక్క హదీసును తిరస్కరించినవాడు వినాశపు అంచున నిలబడినట్టే. (ఇబ్నుల్ జౌజీ)

وَقَالَ: رَاْىُ الْاَوْزَاعِيِّ وَرَاْىُ مَالِكٍ وَرَاْىُ اَبِيْ حَنِيْفَةَ كُلُّهُ رَاْىٌ وَهُوَ عِنْدِىْ سَوَاءٌ وَاِنَّمَا الْحُجَّةُ فِى الْاٰثَارِ. ذَكَرَهُ اِبْنُ عَبْدُ الْبَرِّ فِى الْجَامِعِ

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మాలై) ఇలా అంటున్నారు. ఇమామ్ అవ్‌జాయి, ఇమామ్ మాలిక్, ఇమామ్ అబూహనీఫా (రహ్మాలై)లలో ఎవరు చెప్పినా అది వారి అభిప్రాయం మాత్రమే. నాదృష్టిలో వారందరూ సమానులే ప్రామాణికమైనది. అంతిమమైనదీ ఏదైనా ఉంటే అది కేవలం ప్రవక్త (స) సాంప్రదాయం మాత్రమే. (ఇబ్నె అబ్దుల్ బర్ ఫిల్ జామి)

وجوب العمل بالسنة

6. సున్నత్‌ను పాటించటం తప్పనిసరి విధి

1. దైవాదేశాలను పాటించినట్లే ప్రవక్త (స) ఆదేశాలను కూడా తప్పనిసరిగా పాటించాలి.

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ خَطَبَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: أَيُّهَا النَّاسُ قَدْ فَرَضَ اللَّهُ عَلَيْكُمُ الْحَجَّ فَحُجُّوا فَقَالَ رَجُلٌ أَكُلَّ عَامٍ يَا رَسُولَ اللَّهِ فَسَكَتَ حَتَّى قَالَهَا ثَلَاثًا فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: لَوْ قُلْتُ نَعَمْ لَوَجَبَتْ وَلَمَا اسْتَطَعْتُمْ ثُمَّ قَالَ ذَرُونِي مَا تَرَكْتُكُمْ فَإِنَّمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ بِكَثْرَةِ سُؤَالِهِمْ وَاخْتِلَافِهِمْ عَلَى أَنْبِيَائِهِمْ فَإِذَا أَمَرْتُكُمْ بِشَيْءٍ ...وا مِنْهُ مَا اسْتَطَعْتُمْ وَإِذَا نَهَيْتُكُمْ عَنْ شَيْءٍ فَدَعُوهُ رَوَاهُ مُسْلِمٌ

అబూహురైరహ్ (ర) కథనం ప్రకారం (స) ఉపన్యసిస్తూ అల్లాహ్ మీపై హజ్‌ను విధిగా చేసాడు కనుక హజ్‌చేయండి అని బోధించారు. అప్పుడు ఒక వ్యక్తి లేచి ఓ ప్రవక్తా! ప్రతి సంవత్సరం హజ్ చేయాలా? అని విన్నవించుకున్నాడు దైవ ప్రవక్త మౌనం పాటించారు. ఆవ్యక్తి అదే ప్రశ్నను మూడు సార్లు అడిగాడు అప్పుడు ప్రవక్త(స) ఇలా సమాధానం ఇచ్చారు. ఒక వేళ నేను అవును అంటే ప్రతి సంవత్సరం దాన్ని నిర్వర్తించటంఅని వార్యం అయిపోతుంది. మరి మీరు దానికి కట్టు బడి ఉండటం అసంభవం. కాబట్టి నేను మీకు ఎంత చెబితే అంతటితో సరిపెట్టండి. మీ పూర్వీకులు కూడా తమ ప్రవక్తలను అనవసరమైన ప్రశ్నలు అడిగి, అడుగడుగునా విభేదించి వినాశనాన్ని కొనితెచ్చుకున్నారు. నేను మీకు దేని గురించైనా ఆదేశిస్తే మీ స్తోమతకు తగ్గట్టు దాన్ని ఆచరించండి. వద్దన్న దానికి దూరంగా ఉండండి. (ముస్లిమ్)

عَنْ أَبِي سَعِيدِ بْنِ الْمُعَلَّى قَالَ كُنْتُ أُصَلِّي فِي الْمَسْجِدِ فَدَعَانِي رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمْ أُجِبْهُ فَقُلْتُ يَا رَسُولَ اللَّهِ إِنِّي كُنْتُ أُصَلِّي قَالَ: أَلَمْ يَقُلِ اللَّهُ اسْتَجِيبُوا لِلَّهِ وَلِلرَّسُولِ إِذَا دَعَاكُمْ رَوَاهُ الْبُخَارِيُّ

అబూసయీద్ బిన్ ము అల్లా(ర) కథనం :- నేను మస్జిద్‌లో నమాజ్ చేస్తూ ఉండగా దైవ ప్రవక్త(స) నన్ను పిలిచారు. నేను జవాబు ఇవ్వలేదు తరువాత నేను ఆయన (స) వద్దకు వెళ్ళి ఓ ప్రవక్తా! మీరు పిలిచినప్పుడు 'నేను నమాజ్‌లో ఉన్నాను: అని విన్నవించుకున్నాను దానికి ప్రవక్త (స) ఇలా అన్నారు 'దైవం మరియు దైవ ప్రవక్త (స) మీకు పిలిచినప్పుడు అతని ఆదేశాన్ని శిరసావహించండి అని దేవుడు ఆదేశించలేదా?' (బుఖారీ)

عَنْ عَبْدِ اللَّهِ قَالَ لَعَنَ اللَّهُ الْوَاشِمَاتِ وَالْمُسْتَوْشِمَاتِ وَالنَّامِصَاتِ وَالْمُتَنَمِّصَاتِ وَالْمُتَفَلِّجَاتِ لِلْحُسْنِ الْمُغَيِّرَاتِ خَلْقَ اللَّهِ قَالَ فَبَلَغَ ذَلِكَ امْرَأَةً مِنْ بَنِي أَسَدٍ يُقَالُ لَهَا أُمُّ يَعْقُوبَ وَكَانَتْ تَقْرَأُ الْقُرْآنَ فَأَتَتْهُ فَقَالَتْ مَا حَدِيثٌ بَلَغَنِي عَنْكَ أَنَّكَ لَعَنْتَ الْوَاشِمَاتِ وَالْمُسْتَوْشِمَاتِ وَالْمُتَنَمِّصَاتِ وَالْمُتَفَلِّجَاتِ لِلْحُسْنِ الْمُغَيِّرَاتِ خَلْقَ اللَّهِ فَقَالَ عَبْدُ اللَّهِ وَمَا لِي لَا أَلْعَنُ مَنْ لَعَنَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ فِي كِتَابِ اللَّهِ فَقَالَتِ الْمَرْأَةُ لَقَدْ قَرَأْتُ مَا بَيْنَ لَوْحَيِ الْمُصْحَفِ فَمَا وَجَدْتُهُ فَقَالَ لَئِنْ كُنْتِ قَرَأْتِيهِ لَقَدْ وَجَدْتِيهِ قَالَ اللَّهُ عَزَّ وَجَلَّ: وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانْتَهُوا فَقَالَتِ الْمَرْأَةُ فَإِنِّي أَرَى شَيْئًا مِنْ هَذَا عَلَى امْرَأَتِكَ الْآنَ قَالَ اذْهَبِي فَانْظُرِي قَالَ فَدَخَلَتْ عَلَى امْرَأَةِ عَبْدِ اللَّهِ فَلَمْ تَرَ شَيْئًا فَجَاءَتْ إِلَيْهِ فَقَالَتْ مَا رَأَيْتُ شَيْئًا فَقَالَ أَمَا لَوْ كَانَ ذَلِكَ لَمْ نُجَامِعْهَا مُتَّفَقٌ عَلَيْهِ

అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్(ర) శరీరంపై పచ్చ బొట్లు వేసే వారినీ, వేయించే వారినీ, ముఖముపై వెంట్రుకలను తీసే వారినీ తీయించేవారినీ, అందం కోసం తమ దంతాల మధ్య దూరాన్ని పెంచేవారినీ, అల్లాహ్ రూపకల్పనను మార్చే వారినీ అల్లాహ్ శపించాడు అని సెలవిచ్చారు. బనీ సఅద్ తెగకు చెందిన ఉమ్మె యాఖూబ్ అనే ఒక మహిళ ఇదంతా విన్నది. అమె ఖుర్ ఆన్ పారాయణంచేస్తూ ఉండేది. ఆమె అబ్దుల్లా హ్ బిన్ మస్‌ఊద్ (ర) వద్దకు వచ్చి శరీరంపై పచ్చ బొట్లు వేసే వారినీ, వేయించే వారినీ ముఖంపై వెంట్రుకలను తొలగించే వారినీ, తొలగింపజేసేవారినీ, పళ్ళ మధ్య స్థలాన్ని పెంచువారినీ, దేవుని రూపకల్పనను మార్చే వారినీ నీవు శపించావట! అని నిలదీసింది. దానికి అబ్దుల్లాహ్ (ర) దైవ ప్రవక్త(స) శపించగా నేను శపించటంలో వింతేముంది? ఇదంతా దైవగ్రంథంలో ఉన్నదే కదా! అని బదులిచ్చారు. దానికి ఆమె నేను నా వద్ద రెండు పలకల మధ్య ఉన్న ఖుర్‌ఆన్ అంతటినీ చదవేశాను, కాని అందులో ఎక్కడా ఈ ప్రస్తావన లేదు. అని చెప్పింది. నువ్వు ఖుర్‌ఆన్‌ను భక్తి శ్రద్ధలతో చదివి ఉంటే ఈ విషయం నీకు లభించి ఉండేది. అల్లాహ్ ఏమని ఆదేశిస్తున్నాడంటే ప్రవక్త మీకు దేన్నీ ఆదేశిస్తే దాన్ని పాటించండి దేన్నుండి వారిస్తాడో దానికి దూరంగా ఉండండి. అని అబ్దుల్లాహ్ (ర) ఆమెకు వివరించారు. మరి ఈ విషయాల్లో కొన్ని మీ సతీమణిలో కూడా ఉన్నాయి కదా! అని ఆ మహిళ ప్రశ్నించగా వెళ్ళిచూడు అని ఆయన అన్నారు. ఆమహిళ అతనింటికి వెళ్ళి చూసి ఆమెలో ఆరోపించినదేదీ కానరాకపోవడంతో తిరిగి వచ్చింది. మీ సతీమణిలో అలాంటి విషయమేదీ నాకు కనబడలేదు అని ధృవీకరించింది. దానికి అబ్దుల్లాహ్ (ర) ప్రతిస్పందిస్తూ ఒక వేళ ఆమె అలాంటి చేష్టలకు పాల్పడి ఉంటే నేను ఎన్నటికీ ఆమెతో కాపురం చేసేవాణ్ణి కాను. అని అన్నారు.

(బుఖారీ, ముస్లిమ్)

2. ప్రవక్త (స) విధేయుత అల్లాహ్ విధేయుత, దైవ ప్రవక్త అవిధేయుత దేవుని అవిధేయుత, కనుక ఇరువురి విధేయుతా ఒకే స్థాయిలో ఉండాలి :-

وَعَنْ جَابِرَ بْنَ عَبْدِاللهِ يَقُولُ جَاءَتْ مَلَائِكَةٌ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ نَائِمٌ فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا إِنَّ لِصَاحِبِكُمْ هَذَا مَثَلًا فَاضْرِبُوا لَهُ مَثَلًا فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا مَثَلُهُ كَمَثَلِ رَجُلٍ بَنَى دَارًا وَجَعَلَ فِيهَا مَأْدُبَةً وَبَعَثَ دَاعِيًا فَمَنْ أَجَابَ الدَّاعِيَ دَخَلَ الدَّارَ وَأَكَلَ مِنَ الْمَأْدُبَةِ وَمَنْ لَمْ يُجِبِ الدَّاعِيَ لَمْ يَدْخُلِ الدَّارَ وَلَمْ يَأْكُلْ مِنَ الْمَأْدُبَةِ فَقَالُوا أَوِّلُوهَا لَهُ يَفْقَهْهَا فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا فَالدَّارُ الْجَنَّةُ وَالدَّاعِي مُحَمَّدٌ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَنْ أَطَاعَ مُحَمَّدًا صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَدْ أَطَاعَ اللهَ وَمَنْ عَصَى مُحَمَّدًا صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَدْ عَصَى اللهَ وَمُحَمَّدٌ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَرْقٌ بَيْنَ النَّاسِ
رَوَاهُ الْبُخَارِيُّ

జాబిర్ (ర) కథనం :- దైవదూతల సమూహం ఒకటి ప్రవక్త (స) ఇంటికి విచ్చేసింది. ఆసమయంలో ఆయన నిద్రపోతున్నారు. దైవప్రవక్త (స) గురించి ఒక ఉపమానం ఉంది కదా! దాన్ని కాస్త వివరించండి అని దైవదూతలు పరస్పరం మాట్లాడు కున్నారు. ఆయన నిద్రపోతున్నారు కదా! అని కొంతమంది దైవదూతలు సందేహ పడ్డారు. ఆయన కళ్ళు నిద్రపోతున్నాయి, కాని మనసు మేల్కొనే ఉంది. అని మరి కొంత మంది దైవదూతలు అన్నారు. అప్పుడు కొంత మంది దైవదూతలు ఇలా అన్నారు. ఆయన ఉదాహరణ ఇల్లు నిర్మించిన ఒక మనిషివంటిది. నిర్మాణం జరిగాక అతను విందు ఏర్పాటు చేసాడు. ప్రజలను విందుకు ఆహ్వానించడానికి ఒకమనిషిని పంపాడు ఆమనిషిమాటను విన్నవారు ఆగృహంలో ప్రవేశించారు. విందు ఆరగించారు. పిలుపును తిరస్కరించిన వారు గృహంలో ప్రవేశించలేక పోయారు. విందులో పాల్గొన లేక పోయారు ఈ ఉదాహరణ ఈయినకు బాగా అర్థమయ్యేలా కాస్త వివరించి చెప్పండి. అని వారిలో కొంతమంది దూతలు చెప్పగా, మరికొందరు దూతలు మరి ఈయన నిద్రలో ఉన్నారు కదా! అని అన్నారు దానికి మరికొంత మంది దైవ దూతలు ఈయన కళ్ళు నిద్రలో ఉన్నాయి గాని ఆయన మనసు మాత్రం మేల్కొనే ఉంది అని అన్నారు. అప్పుడు దైవదూతలు ఉదాహరణలోని మర్మాన్ని వివరిస్తూ ఇలా అన్నారు. ఇల్లు అంటే అర్థం స్వర్గం, ప్రజలను ఆహ్వానించే వారు ముహమ్మద్(స) కనుక ఎవరు వారి మాటను విన్నారోవారు అల్లాహ్ మాట విన్నారు. మరెవరు ముహమ్మద్ (స) మాట వినేందుకు నిరాకరించారో వారు అల్లాహ్ మాటను ధిక్కరించారు. అయితే ముహమ్మద్ (స) ప్రజలలో ఎవరు విధేయులో మరెవరు అవిధేయులో పరికించేవారు.

(బుఖారీ)

عَنِ الْمِقْدَامِ بْنِ مَعْدِي كَرِبَ عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ: أَلَا إِنِّي أُوتِيتُ الْكِتَابَ وَمِثْلَهُ مَعَهُ أَلَا يُوشِكُ رَجُلٌ شَبْعَانُ عَلَى أَرِيكَتِهِ يَقُولُ عَلَيْكُمْ بِهَذَا الْقُرْآنِ فَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَلَالٍ فَأَحِلُّوهُ وَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَرَامٍ فَحَرِّمُوهُ أَلَا لَا يَحِلُّ لَكُمْ لَحْمُ الْحِمَارِ الْأَهْلِيِّ وَلَا كُلُّ ذِي نَابٍ مِنَ السَّبُعِ وَلَا لُقَطَةُ مُعَاهِدٍ إِلَّا أَنْ يَسْتَغْنِيَ عَنْهَا صَاحِبُهَا وَمَنْ نَزَلَ بِقَوْمٍ فَعَلَيْهِمْ أَنْ يَقْرُوهُ فَإِنْ لَمْ يَقْرُوهُ فَلَهُ أَنْ يُعْقِبَهُمْ بِمِثْلِ قِرَاهُ - رَوَاهُ أَبُو دَاوُدَ
(صَحِيح)

మిఖ్ దామ్ బిన్ మఅదీ కరిబ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త(స) ఇలా ప్రవచించారు. ప్రజలారా! గుర్తుంచుకోండి! ఖుర్ఆన్ వంటి మరో వస్తువు అల్లాహ్ తరుపున నాకు లభించింది గుర్తుంచుకోండి! ఆకాలం రానున్నది అప్పుడు ఒక కడుపునిండినవాడు తన పరుపుపై దిండుకు ఆనుకొని కూర్చొని ఉంటాడు. అతడు ప్రజల్ని ఉద్దేశించి, ప్రజలారా! మీకు ఖుర్ఆన్ చాలు. అందులో హలాల్‌గా పేర్కొనబడినదే హలాల్, హరామ్‌గా పేర్కొనబడినదే హరామ్ వాస్తవానికి దైవప్రవక్త హరామ్‌గా నిర్దేశించినవి దేవుడు నిషేధించినట్లే భావించబడతాయి. వినండి! పెంపుడు గాడిదకూడా మీకు హలాల్ కాదు, వేటాడే క్రూర జంతువులు కూడా మీకు ధర్మసమ్మతం కావు, అయితే ఒకవేళ ఆవస్తువు దాని యజమానికి అక్కరలేని పక్షంలో మాత్రం అదిమీకు ధర్మసమ్మతం అవుతుంది. (అబూదావూద్)

<u>3. షరీఅత్‌లో దైవాదేశాలు, దైవప్రవక్త ఆదేశాలు ఒకే స్థాయికి చెందినవిగా పరిగణించబడతాయి :-</u>

عَنْ أَبِي هُرَيْرَةَ وَزَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ أَنَّهُمَا قَالَا إِنَّ رَجُلًا مِنَ الْأَعْرَابِ أَتَى رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ يَا رَسُولَ اللهِ أَنْشُدُكَ اللهَ إِلَّا قَضَيْتَ لِي بِكِتَابِ اللهِ فَقَالَ الْخَصْمُ الْآخَرُ وَهُوَ أَفْقَهُ مِنْهُ نَعَمْ فَاقْضِ بَيْنَنَا بِكِتَابِ اللهِ وَأْذَنْ لِي فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: قُلْ قَالَ إِنَّ ابْنِي كَانَ عَسِيفًا عَلَى هَذَا فَزَنَى بِامْرَأَتِهِ وَإِنِّي أُخْبِرْتُ أَنَّ عَلَى ابْنِي الرَّجْمَ فَافْتَدَيْتُ مِنْهُ بِمِائَةِ شَاةٍ وَوَلِيدَةٍ فَسَأَلْتُ أَهْلَ الْعِلْمِ فَأَخْبَرُونِي أَنَّمَا عَلَى ابْنِي جَلْدُ مِائَةٍ وَتَغْرِيبُ عَامٍ وَأَنَّ عَلَى امْرَأَةِ هَذَا الرَّجْمَ فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَأَقْضِيَنَّ بَيْنَكُمَا بِكِتَابِ اللهِ الْوَلِيدَةُ وَالْغَنَمُ رَدٌّ وَعَلَى ابْنِكَ جَلْدُ مِائَةٍ وَتَغْرِيبُ عَامٍ وَاغْدُ يَا أُنَيْسُ إِلَى امْرَأَةِ هَذَا فَإِنِ اعْتَرَفَتْ فَارْجُمْهَا قَالَ فَغَدَا عَلَيْهَا فَاعْتَرَفَتْ فَأَمَرَ بِهَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَرُجِمَتْ مُتَّفَقٌ عَلَيْهِ

అబూహొరైరహ్ (ర) మరియు జైద్‌బిన్ ఖాలిద్ జుహనీల ఉల్లేఖన :- ఒకపల్లెటూరివ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, ఓ ప్రవక్తా! నేను మిమ్మల్ని అల్లాహ్ ప్రమాణంగా ప్రాధేయపడుతున్నాను. నా తగాదాకు దైవగ్రంధం ప్రకారం తీర్పు ఇవ్వండి. అని అన్నాడు ఆ వివాదానికి సంబంధించిన ప్రతిపక్ష వ్యక్తి కాస్త ఎక్కువ తెలివితేటలు గలవాడు అతనిలా అన్నాడు, అవును, ఓ దైవ ప్రవక్తా! మా మధ్య దైవగ్రంధం ప్రకారం తీర్పు చెయ్యండి. అయితే నాకు విషయం విన్నవించుకునే అనుమతి ఇవ్వండి. సరే చెప్పు అని ప్రవక్త (స) అనుమతి ఇచ్చారు. అతను ఇలా విన్నవించుకున్నాడు. నా కుమారుడు ఇతని ఇంట్లో సేవకుడుగా పనిచేసేవాడు. ఇతని భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ప్రజలునాతో నీకొడుక్కు రాళ్ళు రువ్వే శిక్ష విధించవలసి ఉంటుంది అని అన్నారు. నేను ఆశిక్షకు బదులుగా 100 మేకలను చెల్లించాను. ఒక బానిసను కూడా ఇచ్చాను. ఆతరువాత నేను పండితులను సంప్రదించగా నీ కుమారునికి 100 కొరడాదెబ్బలు కొట్టడంతో పాటు ఒక ఏడాదికాలం పాటు నగరం నుంచి బహిష్కరించాలి. అటు అక్రమ సంబంధం పెట్టుకున్న స్త్రీకి రాళ్ళు రువ్విశిక్షించాలి అని వారు తెలిపారు అప్పుడు ప్రవక్త (స) ఇలా తీర్పు వినిపించారు, ఎవరి అధీనంలో నాప్రాణముందో ఆయన సాక్షి! నేను మీ మధ్య దైవగ్రంధం ప్రకారమే తీర్పు ఇస్తాను. ఆవ్యక్తిని ఉద్దేశించి, నీమేకలను, బానిసరాలిని తిరిగి తీసుకో నీకుమారునికి 100 కొరడా దెబ్బలు నగర బహిష్కారం నిర్ధారించ బడి ఉన్నాయి. అన్నారు ఆతరువాత తన సహచరుల్లోని ఉనైస్‌ను ఆదేశిస్తూ నీవు రేపు వెళ్ళి ఆస్త్రీనివిచారించు ఆమె గనుక ఈ అక్రమసంబంధం నిజమని ఒప్పుకుంటే రాళ్ళు రువ్వాలి' అని చెప్పారు. ఉనైస్(ర) మరునాడు అక్కడికి వెళ్ళారు. ఆస్త్రీతన నేరాన్ని ఒప్పుకుంది అప్పుడు ప్రవక్త (స) ఆదేశానుసారం ఆమె పై ఆలా శిక్ష అమలు పరచబడింది. (బుఖారీ, ముస్లిమ్)

4. మార్గభ్రష్టత్వం నుండి సురక్షితంగా ఉండటానికి దైవగ్రంధంతో పాటు దైవ ప్రవక్త (స) సాంప్రదాయాన్ని కూడా అనుసరించమని ఆదేశించడం జరిగింది :-

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِىَ اللّٰهُ عَنْهُمَا اَنَّ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ
خَطَبَ النَّاسَ فِيْ حَجَّةِ الْوَدَاعِ فَقَالَ: اِنَّ الشَّيْطَانَ قَدْ يَئِسَ اَنْ يُعْبَدَ بِاَرْضِكُمْ
وَلٰكِنْ رَضِيَ اَنْ يُطَاعَ فِيْمَا سِوَاى ذٰلِكَ مِمَّا تَحَاقَرُوْنَ مِنْ اَعْمَالِكُمْ فَاحْذَرُوْا
اِنِّي قَدْ تَرَكْتُ فِيْكُمْ مَا اِنِ اعْتَصَمْتُمْ بِهٖ فَلَنْ تَضِلُّوْا اَبَدًا كِتَابَ اللّٰهِ وَسُنَّةَ
نَبِيِّهٖ رَوَاهُ الْحَاكِمُ (حَسَنٌ)

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) కథనం :- ప్రవక్త (స) అంతిమహజ్ యాత్ర సందర్భంగా ప్రసంగిస్తూ ఇలా ప్రవచించారు. ఈభూభాగం పై ఎన్నటికీ తన పూజ జరగదన్న విషయం పట్ల షైతాన్ నిరాశకు గురిఅయ్యాడు అయితే వాడు, మీరు చిన్నవిగా భావించే కర్మల విషయంలో మాత్రం వాడిని అవలంబిస్తారని సంతృప్తితో ఉన్నాడు. కనుక అప్రమత్తంగా ఉండండి నేను మీ మధ్య రెండు వస్తువులను వదలి వెళుతున్నాను. వాటిని గట్టిగా పట్టుకొని ఉన్నంత కాలం మీరుమార్గభ్రష్టులు కాలేరు. అది దైవగ్రంధం, ఆయన ప్రవక్త సాంప్రదాయం (హాకిమ్)

<u>5. ప్రవక్త (స) విధానానికి అనుగుణంగా లేని ఆచరణ దైవసన్నిధిలో స్వీకరించబడదు.</u>

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ
وَسَلَّمَ: مَنْ أَحْدَثَ فِي أَمْرِنَا هٰذَا مَا لَيْسَ فِيهِ فَهُوَ رَدٌّ مُتَّفَقٌ عَلَيْهِ

అయిషహ్(ర) ఉల్లేఖన :- ఆమె ఇలా అన్నారు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ఎవరయినా ధర్మంలో ఎటువంటి ధార్మిక ఆధారమూ లేని పని చేస్తే అది రద్దు చేయబడుతుంది. (బుఖారీ, ముస్లిమ్)

6. ధార్మిక వ్యవహారాల్లో ప్రవక్త (స) మార్గ దర్శకత్వం వహించిన ప్రతి విషయం దైవాదేశం అయిఉంటుంది దైవాదేశాలను పాటించవల్లే వీటిని పాటించటం కూడా తప్పని సరి విధే.

عَنْ جَابِرَ ابْنَ عَبْدِاللّٰهِ يَقُولُ مَرِضْتُ فَجَاءَنِي رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ
عَلَيْهِ وَسَلَّمَ يَعُودُنِي وَاَبُو بَكْرٍ وَهُمَا مَاشِيَانِ فَأَتَانِي وَقَدْ اُغْمِيَ عَلَيَّ فَتَوَضَّأَ
رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ ثُمَّ صَبَّ وَضُوءَهُ عَلَيَّ فَأَفَقْتُ فَقُلْتُ يَا
رَسُوْلَ اللّٰهِ وَرُبَّمَا قَالَ سُفْيَانُ فَقُلْتُ أَيْ رَسُوْلَ اللّٰهِ كَيْفَ أَقْضِي فِي مَالِي
كَيْفَ أَصْنَعُ فِي مَالِي قَالَ فَمَا أَجَابَنِي بِشَيْءٍ حَتَّى نَزَلَتْ آيَةُ الْمِيرَاثِ -
رَوَاهُ الْبُخَارِىُّ

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖన :- నేను జబ్బుపడ్డాను నన్ను పరామర్శించడానికి ప్రవక్త (స) మరియు అబూబకర్ (ర) వచ్చారు. నేను స్పృహలో లేను. ఆయన వుజూ చేసి వుజూకు వాడిన నీటిని నాపై చిలకరించారు. ఆవెంటనే నాకు స్పృహవచ్చింది. నేనిలా విన్నవించుకున్నాను. ఓ ప్రవక్తా! నేను నా ఆస్తిని ఏం చేయాలనే విషయమై సుఫ్యాన్ మిమ్మల్ని అడిగారు. ఆతరువాత సుఫ్యాన్ (ర) ఇలా తెలియజేసారు. వారసత్వానికి సంబంధించిన ఆయత్ అవతరించే వరకు మీరు ఎలాంటి సమాధానం ఇవ్వలేదట." (బుఖారీ)

مكانة الرأى عند وجود السنة

7. సున్నత్ ఉండగా సొంత అభిప్రాయం అనవసరం.

1. ప్రవక్త సాంప్రదాయానికి బదులు తన ఇష్ట ప్రకారం ఆచరించి అధిక పుణ్యం సంపాదించాలను కోవటం పై ప్రవక్త (స) అసహ్యం వ్యక్తం చేయటం:-

عَنْ أَنَسَ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُولُ جَاءَ ثَلَاثَةُ رَهْطٍ إِلَى بُيُوتِ أَزْوَاجِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَسْأَلُونَ عَنْ عِبَادَةِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمَّا أُخْبِرُوا كَأَنَّهُمْ تَقَالُّوهَا فَقَالُوا وَأَيْنَ نَحْنُ مِنَ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَدْ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ وَمَا تَأَخَّرَ قَالَ أَحَدُهُمْ أَمَّا أَنَا فَإِنِّي أُصَلِّي اللَّيْلَ أَبَدًا وَقَالَ آخَرُ أَنَا أَصُومُ الدَّهْرَ وَلَا أُفْطِرُ وَقَالَ آخَرُ أَنَا أَعْتَزِلُ النِّسَاءَ فَلَا أَتَزَوَّجُ أَبَدًا فَجَاءَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِلَيْهِمْ فَقَالَ: أَنْتُمُ الَّذِينَ قُلْتُمْ كَذَا وَكَذَا أَمَا وَاللّٰهِ إِنِّي لَأَخْشَاكُمْ لِلّٰهِ وَأَتْقَاكُمْ لَهُ لَكِنِّي أَصُومُ وَأُفْطِرُ وَأُصَلِّي وَأَرْقُدُ وَأَتَزَوَّجُ النِّسَاءَ فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي رَوَاهُ الْبُخَارِىُّ

అనస్ (ర) ఉల్లేఖన :- ముగ్గురు సహచరులు దైవ ప్రవక్త సతీమణుల వద్దకు వచ్చి, దైవప్రవక్త (స) గారి ప్రార్థనలను గురించి అడిగి తెలుసుకున్నారు. అయితే వాళ్ళు దైవప్రవక్త(స) గారి ఆరాధనలను స్వల్పంగా భావించారు. దైవప్రవక్త (స) గారు ఎక్కడ? మేమెక్కడ? ఆయన తప్పులన్నీ మన్నించబడ్డాయి. కనుక మనం ఆయన కంటే అధికంగా ప్రార్థనలు చేయవలసి ఉంది. చివరికి వారిలో ఒకరు తాను ఎల్లప్పుడూ రాత్రిళ్ళు జాగరణ చేసి నమాజ్ చేస్తానని అంటే, నిరాటంకంగా ఉపవాసాలు పాటిస్తానని రెండో వ్యక్తి అన్నాడు. ఇంకా తాను స్త్రీలకు దూరంగా ఉంటానని, వివాహమే చేసుకోనని మూడో వ్యక్తి అన్నాడు. దైవప్రవక్త వచ్చి మీరీ విధంగా అన్నమాట నిజమేనా? అని అన్నారు. అవునని వాళ్ళు అంగీకరించారు. అప్పుడు ప్రవక్త ఇలా హెచ్చరించారు అల్లాహ్ సాక్షి! నేను మీ అందరికంటే అధికంగా అల్లాహ్‌కు భయపడేవాడ్ని? మీ అందరికంటే అధికంగా దైవభీతి గల వాడ్ని, అయితే నేను ఒక్కోసారి ఉంటాను ఒక్కోసారి ఉండను. రాత్రిళ్ళు జాగరణ కూడా చేస్తాను విరమిస్తాను కూడా, స్త్రీలతో నికాహ్ కూడా చేసుకున్నాను. గుర్తుంచుకోండి! నా సాంప్రదాయాన్ని తిరస్కరించిన వారితో నాకు ఎలాంటి సంబంధము లేదు." (బుఖారి)

2. ప్రవక్త సాంప్రదాయానికి బదులు తన సొంత అభిప్రాయం ప్రకారం ఆచరించే వారిని ప్రవక్త (స) అవిధేయులు అన్నారు :-

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ خَرَجَ عَامَ الْفَتْحِ إِلَى مَكَّةَ فِي رَمَضَانَ فَصَامَ حَتَّى بَلَغَ كُرَاعَ الْغَمِيمِ فَصَامَ النَّاسُ ثُمَّ دَعَا بِقَدَحٍ مِنْ مَاءٍ فَرَفَعَهُ حَتَّى نَظَرَ النَّاسُ إِلَيْهِ ثُمَّ شَرِبَ فَقِيلَ لَهُ بَعْدَ ذَلِكَ إِنَّ بَعْضَ النَّاسِ قَدْ صَامَ فَقَالَ: أُولَئِكَ الْعُصَاةُ أُولَئِكَ الْعُصَاةُ رَوَاهُ مُسْلِمٌ

జాబిర్ (ర) కథనం :- ప్రవక్త(స) రమజాన్ మాసంలో మక్కా విజయం వరించిన సంవత్సరం మక్కాకు బయలు దేరారు ఆసమయంలో అందరూ రోజ పాటిస్తున్నారు. కురాఅల్‌గమీమ్‌కు చేరుకోగానే ప్రవక్త(స) మంచి నీటి పాత్ర తెప్పించి పైకి ఎత్తారు ఆపాత్రను అందరూ చూచిన తర్వాత ప్రవక్త(స) నీరు త్రాగారు. అయితే కొంతమంది ఇది చూచి కూడా రోజను విరమించ లేదు. ఆవిషయం ఆయనకు తెలియ జేయగా వీళ్ళు అవిధేయులు, వీళ్ళు అవిధేయులు, అని ఆగ్రహం వ్యక్తం చేసారు. (ముస్లిమ్)

3. ప్రవక్త సహచరులు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తమ సొంత అభిప్రాయాలను పాటించే బదులు ప్రవక్త సాంప్రదాయానికే ప్రాధాన్యత ఇచ్చేవారు.

4. ప్రవక్త సాంప్రదాయాన్ని గురించి తెలుసుకున్న వెంటనే ప్రవక్త సహచరులు తమ సొంత అభిప్రాయాలను ఉపసంహరించుకునే వారు.

5. ముస్లిముల మధ్య గల పరస్పరబేధాభిప్రాయాలను రూపు మాపేది ప్రవక్త సాంప్రదాయ అనుసరణ ఒక్కటే.

عَنْ قَبِيصَةَ ابْنِ ذُؤَيْبٍ أَنَّهُ قَالَ جَاءَتِ الْجَدَّةُ إِلَى أَبِي بَكْرٍ الصِّدِّيقِ تَسْأَلُهُ مِيرَاثَهَا فَقَالَ لَهَا أَبُو بَكْرٍ مَا لَكِ فِي كِتَابِ اللّٰهِ شَيْءٌ وَمَا عَلِمْتُ لَكِ فِي سُنَّةِ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ شَيْئًا فَارْجِعِي حَتَّى أَسْأَلَ النَّاسَ فَسَأَلَ النَّاسَ فَقَالَ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ حَضَرْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَعْطَاهَا السُّدُسَ فَقَالَ أَبُو بَكْرٍ هَلْ مَعَكَ غَيْرُكَ فَقَامَ مُحَمَّدُ بْنُ مَسْلَمَةَ الْأَنْصَارِيُّ فَقَالَ مِثْلَ مَا قَالَ الْمُغِيرَةُ فَأَنْفَذَهُ لَهَا أَبُو بَكْرٍ الصِّدِّيقُ رَوَاهُ أَبُو دَاوُدَ (حَسَنٌ)

ఖైస్ బిన్ జువైబ్ (ర) ఉల్లేఖన :- ఒక మృతుని అమ్మమ్మ అబూబకర్ (ర) వద్దకు వారసత్వం హక్కు అడగడానికి వచ్చింది. "ఖుర్ ఆన్ ఆదేశాల ప్రకారం నీకు వారసత్వంగా ఏమీలభించదు కదా! ఈ విషయంలో దైవ ప్రవక్త గారి హదీసు కూడా నేను విన లేదు కాబట్టి ప్రస్తుతానికి నీవు వెళ్ళి పో నేను దీన్ని గురించి కనుక్కుంటాను" అని అన్నారు. ఆవిధంగానే అబూబకర్ (ర) ప్రజలను సంప్రతించారు నా ఎదుటే దైవప్రవక్త అమ్మమ్మకు ఆరవవంతు

భాగం ఇప్పించారని ముగీర బిన్ షూబ అన్నారు. ఈ విషయానికి ఇంకెవ్వరైనా సాక్షిగా ఉన్నారా అని అబూబకర్ (ర) ప్రశ్నించారు. అప్పుడు ముహమ్మద్ బిన్ మస్లమ కూడా దీన్ని సమర్ధించారు. ఫలితంగా అబూబకర్ (ర) అమ్మమ్మకు 6వ వంతు భాగాన్ని ఆస్తిహక్కుగా ఇప్పించారు. (అబూదావూద్)

عَنْ سَعِيدٍ قَالَ كَانَ عُمَرُ بْنُ الْخَطَّابِ يَقُولُ الدِّيَةُ لِلْعَاقِلَةِ وَلَا تَرِثُ الْمَرْأَةُ مِنْ دِيَةِ زَوْجِهَا شَيْئًا حَتَّى قَالَ لَهُ الضَّحَّاكُ بْنُ سُفْيَانَ كَتَبَ إِلَيَّ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ أُوَرِّثَ امْرَأَةَ أَشْيَمَ الضِّبَابِيِّ مِنْ دِيَةِ زَوْجِهَا فَرَجَعَ عُمَرُ رَوَاهُ أَبُو دَاوُدَ (صَحِيح)

సయీద్ (ర) కథనం ప్రకారం ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర) ఇలా అనేవారు దియత్ కేవలం తండ్రి తరపు బంధువులకే ప్రత్యేకం కాబట్టి భార్యకు తన భర్త దియత్ నుండి ఎలాంటి భాగమూ లభించదు? దీనిపై అషీమ్ జబాబీ భార్యకు ఆమె భర్త దియత్‌లో నుండి భాగం ఇవ్వవలసిందిగా ప్రవక్త (స) సందేశం వ్రాయించి నాకు పంపారు. అని జహ్హాక్ బిన్ సుఫియాన్ తెలియపరచగా ఉమర్ (ర) తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు. (అబూదావూద్)

عَنِ الْمِسْوَرِ بْنِ مَخْرَمَةَ قَالَ اسْتَشَارَ عُمَرُ بْنُ الْخَطَّابِ النَّاسَ فِي إِمْلَاصِ الْمَرْأَةِ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ فَقَالَ شَهِدْتُ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ النَّبِيَّ قَضَى فِيهِ بِغُرَّةٍ عَبْدٍ أَوْ أَمَةٍ قَالَ فَقَالَ عُمَرُ ائْتِنِي بِمَنْ يَشْهَدُ مَعَكَ قَالَ فَشَهِدَ لَهُ مُحَمَّدُ بْنُ مَسْلَمَةَ - رَوَاهُ مُسْلِمٌ

ముసవ్విర్ బిన్ మఖ్రమ కథనం :- గర్భ స్థశిశువును హతమార్చినందుకుగాను చెల్లించవలసిన దియత్ (పరిహారం) గురించి ఉమర్ (ర) ప్రజలను సంప్రదించారు. అప్పుడు ముగీర బిన్ షూబ దైవప్రవక్త (స) దీనికి ఒక బానిసను గానీ, లేదా ఒక బానిసరాలిని గానీ విడుదల చేయవలసిందిగా ఆదేశించారని చెప్పారు. అప్పుడు ఉమర్ (ర) మీ మాటకు సాక్ష్యం తీసుకురండని అన్నారు. ఆవెంటనే ముహమ్మద్ బిన్ మస్లమ దీన్నిధృవీకరించారు. (ముస్లిమ్)

عَنْ بَجَالَةَ قَالَ كُنْتُ كَاتِبًا لِجَزْءِ بْنِ مُعَاوِيَةَ عَمِّ الْأَحْنَفِ فَأَتَانَا كِتَابُ عُمَرَ بْنِ الْخَطَّابِ قَبْلَ مَوْتِهِ بِسَنَةٍ فَرِّقُوا بَيْنَ كُلِّ ذِي مَحْرَمٍ مِنَ الْمَجُوسِ وَلَمْ يَكُنْ عُمَرُ أَخَذَ الْجِزْيَةَ مِنَ الْمَجُوسِ حَتَّى شَهِدَ عَبْدُ الرَّحْمَنِ بْنُ عَوْفٍ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَخَذَهَا مِنْ مَجُوسِ رَوَاهُ الْبُخَارِيُّ

బజాలా (ర) కథనం :- నేను అహ్‌నఫ్ బాబాయిగారైన జజ్‌బిన్ ముఆవియ వద్ద గుమస్తాగా ఉన్నాను. ఉమర్(ర) మరణించిన ఒక సంవత్సరం క్రితం వ్రాసిన ఉత్తరం ఒకటి మాకు దొరికింది. అందులో ఆయన ఇలా వ్రాసారు. ఏమజూసీ అయినా తనకు నిషిద్ధం అయిన మహిళను వివాహమాడి ఉంటే వారిని వేరు చేయండి. ఉమర్ (ర) మజూసీల నుండి జిజ్‌యా

వసూలు చేసే వారు కారు. దైవప్రవక్త (స) మజూసీల నుండి జిజ్‌యా తీసుకునేవారని అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ సాక్ష్యమిచ్చిన అనంతరం ఉమర్(ర) కూడా జిజ్‌యా తీసుకోసాగారు. (బుఖారీ)

عَنْ عَمَّتِهِ زَيْنَبَ بِنْتِ كَعْبِ بْنِ عُجْرَةَ أَنَّ الْفُرَيْعَةَ بِنْتَ مَالِكِ بْنِ سِنَانٍ وَهِيَ أُخْتُ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ أَخْبَرَتْهَا أَنَّهَا جَاءَتْ إِلَى رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ تَسْأَلُهُ أَنْ تَرْجِعَ إِلَى أَهْلِهَا فِي بَنِي خُدْرَةَ فَإِنَّ زَوْجَهَا خَرَجَ فِي طَلَبِ أَعْبُدٍ لَهُ أَبَقُوا حَتَّى إِذَا كَانُوا بِطَرَفِ الْقَدُومِ لَحِقَهُمْ فَقَتَلُوهُ فَسَأَلْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ أَرْجِعَ إِلَى أَهْلِي فَإِنِّي لَمْ يَتْرُكْنِي فِي مَسْكَنٍ يَمْلِكُهُ وَلَا نَفَقَةٍ قَالَتْ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ نَعَمْ قَالَتْ فَخَرَجْتُ حَتَّى إِذَا كُنْتُ فِي الْحُجْرَةِ أَوْ فِي الْمَسْجِدِ دَعَانِي أَوْ أَمَرَ بِي فَدُعِيتُ لَهُ فَقَالَ كَيْفَ قُلْتِ فَرَدَدْتُ عَلَيْهِ الْقِصَّةَ الَّتِي ذَكَرْتُ مِنْ شَأْنِ زَوْجِي قَالَتْ فَقَالَ امْكُثِي فِي بَيْتِكِ حَتَّى يَبْلُغَ الْكِتَابُ أَجَلَهُ قَالَتْ فَاعْتَدَدْتُ فِيهِ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْرًا قَالَتْ فَلَمَّا كَانَ عُثْمَانُ بْنُ عَفَّانَ أَرْسَلَ إِلَيَّ فَسَأَلَنِي عَنْ ذَلِكَ فَأَخْبَرْتُهُ فَاتَّبَعَهُ وَقَضَى بِهِ رَوَاهُ أَبُو دَاوُدَ

(صَحِيح)

జైనబ్ బిన్‌తె కఅబ్ బిన్ అజ్ర(ర) ఉల్లేఖన :-

అబూసయీద్ ఖుద్రీ (ర) సోదరి అయిన ఫరీయ బిన్‌తె మాలిక్ బిన్ సినాయ్ (ర) ఆమెకు తెలిపిన దాన్ని బట్టి ఆమె దైవ ప్రవక్త సన్నిధికి వెళ్ళి నేను బనీ ఖుద్రలో తన ఇంటికి వెళ్ళగలనా? ఎందుకంటే నాభర్త గారికి చెందిన కొందరు బానిసలు పారిపోయారు ఆయన వాళ్ళను వెతకడానికి వెళ్ళారు తర్ఫేఖదూమ్ చేరుకున్న తర్వాత బానిసలు కనిపించారు. అయితే బానిసలు నా భర్తను హతమార్చారు అందువల్ల నేను దైవప్రవక్తకు విషయం వివరించి నేను నా ఇంటికి వెళ్ళిపోవచ్చా? ఎందుకంటే నా భార్త నాకోసం ఇల్లును గానీ, ఖర్చులనిమిత్తం ధనం గానీ వదలి వెళ్ళ లేదు. అని విన్నవించుకుంది. సరే వెళ్ళిపో అని దైవ ప్రవక్త (స) తనకు చెప్పారని ఫరీయ (ర) తెలిపారు. నేనక్కడి నుండి బయలు దేరాను ఇంకా మస్జిద్ లేకకుటీరంలో ఉండగానే ఆయన నన్ను పిలిపించారు. అవును ఇంతకుముందు నువ్వు ఏమన్నావు. అని ప్రవక్త (స) ప్రశ్నించారు నా భర్త గురించి నేనింతకు ముందు చెప్పిన దంతా విన్నవించు కున్నాను అప్పుడు ప్రవక్త (స) 'ఇద్దత్ పుర్తయే దాకా నీ ఇంట్లోనే ఉండు' అని ఆదేశించారని ఫరియ (ర) తెలిపారు. కనుక నేను ఆఇంట్లో 4 నెలల 10 రోజాల వరకు ఉన్నానని, ఉస్మాన్ బిన్ ఆఫ్ఫాన్ ఈ విషయ సందేహ నివృత్తి కొరకు తన వద్దకు సందేశం పంపగా, తనవిషయంలో జరిగినదంతా క్షుణ్ణంగా వివరించాననీ, దాని ప్రకారమే ఆయన తీర్పు ఇచ్చారనీ ఫరీయ (ర) చెప్పారు. (అబూదావూద్)